


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
శనివారం | 16 మార్చి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 141
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


# తెలంగాణ పునర్నిర్మాణం

## మహాలక్ష్మి
- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- 26.45 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు

## ప్రజా పాలన
- ప్రతి మంగళ శుక్రవారాల్లో ప్రజావాణి ధర్నాచౌక్ పునరుద్ధరణ
- పూలే ప్రజా భవన్ లోకి అందరికి ప్రవేశం
- గ్యారంటీల లబ్ధికి నిరంతర దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డుల జారికి నిర్ణయం
- ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం

## మహిళా శక్తి
- మహిళా సంఘాలకు 5 ఏండ్లలో రూ.లక్ష కోట్లు
- ప్రతి ఏటా 5000 గ్రామసంఘాలకు రూ.5000 కోట్లు
- మహిళలకు వడ్డీ లేని రుణాలు
- మహిళా సంఘం సభ్యురాలికి రూ.10 లక్షల ప్రమాద బీమా
- మహిళా సంఘాలకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పనులు
- మహిళలకు రుణ బీమా పథకం

## శిక్షణ మరియు ఉపాధి
- నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం
- జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- 65 ఐటీఐలలో స్కిల్ సెంటర్లు
- 3 జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు

## విద్యారంగం
- ప్రతి ఊరిలో ప్రభుత్వ బడి
- స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల కోసం ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు
- ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు
- టీచర్ల భర్తీకి నోటిఫికేషన్లు
- వైద్య, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలల నిర్మాణం

## పట్టణాభివృద్ధి
- మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి
- మెహదీపట్నంలో స్కై వాక్ ఏర్పాటు
- హెచ్ఎండిఏ స్థలాల పరిరక్షణ
- లేఔట్ల క్రమబద్ధీకరణ

## మైనారిటీ సంక్షేమం
- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు.
- ఉర్దూ అకాడమీ ఏర్పాటు

## చేయూత
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం

## ఉద్యోగ నియామకాలు
- టీఎస్పీఎస్సీకి నూతన కమిషన్ ఏర్పాటు
- 28 వేలకు పైగా నియామకాల భర్తీ
- 563 పోస్టులతో గ్రూప్-1
- 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు
- మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు

## పరిశ్రమలు - పెట్టుబడులు
- సీఎం దావోస్ పర్యటనతో రూ.40,232 కోట్ల పెట్టుబడులు
- 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- ప్రభుత్వ బంజరు భూముల్లో పరిశ్రమల ఏర్పాటు
- టాటా టెక్నాలజీస్ రూ.2000 కోట్లు

## మౌలిక రంగం
- నూతన పారిశ్రామిక వాడలు
- మెగా మాస్టర్ ప్లాన్ 2050
- ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు
- ఎన్టీపీసీ రామగుండం రెండో యూనిట్ ప్రారంభం
- రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్
- బోయిన్ పల్లి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
- పాతబస్తీ పైనుండి మెట్రో విస్తరణ
- NH-44పై కారిడార్ నిర్మాణం
- కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ

## ఆరోగ్య తెలంగాణ
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం
- అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు
- బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు
- డ్రగ్స్ పై ఉక్కుపాదం

## సాంస్కృతిక రంగం
- అధికారికంగా గద్దర్ జయంతి
- పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు, రూ.25 వేల పెన్షన్
- గద్దర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు
- కవులు, కళాకారులకు గద్దర్ అవార్డులు

## గృహజ్యోతి
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 41.78 లక్షల మందికి పైగా లబ్ధి

## ఉద్యోగులకు అండగా ప్రభుత్వం
- ఉద్యోగులకు మొదటి తారీఖు జీతాలు
- ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్
- జీ.ఓ. 317, 46లపై కేబినెట్ సబ్ కమిటీలు
- సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

## వ్యవసాయ రంగం
- రైతుకు పెట్టుబడి సాయం
- రాష్ట్ర రైతు కమిషన్ ఏర్పాటు
- నారాయణ పేట్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్
- పంటల బీమా పథకం ప్రారంభం
- ధరణి పోర్టల్ ప్రక్షాళనకు చర్యలు
- లక్షకు పైగా ధరణి సమస్యల పరిష్కారం
- కౌలు రైతుల రక్షణకు చట్టం తేవడానికి చర్యలు
- రూ.97 కోట్లతో రైతు నేస్తం

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై
- కులాల వారిగా 17 కార్పొరేషన్ల ఏర్పాటు
- కులగణనకు ఆమోదం
- గిరిజన కార్పొరేషన్ల ఏర్పాటు


## గ్రామీణాభివృద్ధి
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.కోటి ప్రత్యేక నిధులు
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు

## మహాలక్ష్మి
- రూ.500కే గ్యాస్ సిలిండర్
- 40 లక్షల మందికి పైగా లబ్ధి

## ఇందిరమ్మ ఇండ్లు
- రూ.22,500 కోట్లతో 4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు

## తెలంగాణ చిహ్నాలు
- టీఎస్ నుంచి టీజీగా వాహనాల రిజిస్ట్రేషన్ మార్పు
- రాష్ట్రగీతంగా జయ జయహే తెలంగాణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు
- తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు





## ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం.

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం




## రోజాకు వ్యతిరేకంగా ఐదు మండలాల నేతల నిరసనలు

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంతో సొంత పార్టీ నుంచే మంత్రి రోజాకు వ్యతరేకత ఎదురవుతోంది. నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాల నేతలు రోజాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో రోజాకు టికెట్ ఇవ్వొద్దని సీఎం జగన్ ను వారు కోరారు. జగనన్న ముద్దు – రోజా వద్దు అని ప్లకార్డులు ప్రదర్శించారు. తాము సపోర్ట్ చేయడం వల్లే నగరి నుంచి రోజా రెండు సార్లు గెలిచారని ఆమె వ్యతిరేక వర్గీయులు అన్నారు. సొంత చర్మ్మితో రోజా గెలిచే పరిస్థితే లేదని చెప్పారు. నియోజకవర్గంలోని కార్యకర్తలంతా నిరుత్సాహంతో ఉన్నారని తెలిపారు. తామంతా సపోర్ట్ చేస్తేనే రోజా గెలిచారని చెప్పారు. ఒక వేళ రోజాకు టికెట్ ఇస్తే ఆమె కచ్చితంగా ఓడిపోతారని... తాము కూడా ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. కార్యకర్తలతో రోజా చాలా చులకనగా మాట్లాడతారని విమర్శించారు. నగరి నియోజవర్గాన్ని రోజా, ఆయన సోదరులు దోచేశారని ఆరోపించారు. తమ అనుచరులపై పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి, వారిని ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. తమను జగన్ బుజ్జగించారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. రోజా వల్ల పార్టీకి ఎంతో నష్టం జరుగుతోందని అన్నారు. ఈ విషయాన్ని జగన్ గమనించాలని చెప్పారు.

# యువతకు శరగోపం

**● ముస్లింలకు తీరని ద్రోహం చేసింది జగనే ● ముస్లింల పథకాల రద్దు చేశాడు...దాడులు చేయించాడు ● బీజేపీతో పొత్తుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలి ● చరిత్రలో నిలిచేలా చిలకలూరిపేట సభ ● నేతల టెలీ కాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**



అమరావతి : బీజేపీతో పొత్తు ప్రకటన అనంతరం వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని, పూర్తి స్థాయిలో దాన్ని తిప్పికొట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు సూచించారు. ముస్లింలకు జగన్ ఏమీ చేయలేక మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు కాపాడింది టీడీపీనే అని, పార్టీ తరవున నాడు న్యాయస్థానంలో వాదించేందుకు న్యాయవాదులను నియమించామని గుర్తు చేశారు. పార్టీ నేతలతో శుక్రవారం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...మతసామరస్యాన్ని కాపాడామన్నారు. ఉర్దూ యూనివ్సిరిటీ, హజ్ హౌస్ లనిర్మాణంతో పాటు ఉర్దూ బాషను రెండో అధికారిక బాషగా చేశాం. పండుగ సమయంలో రంజాన్ తోఫాతో పాటు, దుల్హన్ పథకంతో ముస్లింలను ఆదుకున్నాం. టీడీపీ ముస్లింల కోసం తీసుకొచ్చిన 10 పథకాలను జగన్ రద్దు చేశారు. వాలంటర్లను ఇంటింటింటికి పంపి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు...దాన్ని పూర్తి స్థాయిలో ఎండకట్టాలి. రాష్ట్రంలో అన్ని వర్గాలు జగన్ వంచనకు గురయ్యాయి. సామాజిక న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీనే. కావాలనే కొన్ని కులాలను జగన్ ఎదగనీయకుండా అనగదొక్కారు. చిలకలూరిపేట సభను చారిత్రాత్మకంగా నిర్వహించబోతున్నాం. పొత్తు ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలి. ప్రజల గెలవాలి...రాష్ట్రం నిలవాలి అన్న సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నాం. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడం అందరి బాధ్యత. పొత్తులో భాగంగా ఇచ్చి పుచ్చుకునే ధోరణతో ఉండాలి. ఎవరూ తక్కువ కాదు...ఎక్కువ కాదు. సమిష్టి నాయకత్వం, పద్ధతి ప్రకారం నడుస్తున్నాం. పొత్తులో భాగంగా టీడీపీపై పవిత్రమైన బాధ్యత ఉంది. మూడు పార్టీల నేతలు ఏకతాటిపైకి రావాలి. జగన్ అరాచకాలతో రాష్ట్రం విధ్వంసం అయింది. కేంద్రసాయం ఉంటే రాష్ట్రాభివృాఎద్ధికి నిధులు వస్తాయి. కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రం వేగంగా అభివృాఎద్ధి చెందుతుంది. ప్రచారంలో ఎవరు ముందుంటారో వారిదే యుద్ధంలో పైచేయి అవుతుంది. జాతీయ మీడియా సర్వేలతో మనమే గెలుస్తామని తేలిపోయింది. 20 పార్లమెంట్ లు గెలుస్తామని చెప్తున్నారు..మరింత కృాఎషి చేస్తే 25కు 25 గెలుస్తాం. దొంగ ఓట్లు పడటానికి అవకాశమే ఉండకూడదు. జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనపైనే ఉంది. ప్రతి ఒక్కరూ ఐదేళ్లుగా ప్రాణాలకు తెగించి పోరాడారు. సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలు, చైర్మన్లుగా అవకాశం కల్పిస్తాం. ఎవరి త్యాగాలూ వృాఎథాకావు. అని చంద్రబాబు అన్నారు.

## మలుపులు తిరుగుతున్న వివేకా హత్య కేసు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరుల నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్న అప్రూవర్ దస్తగిరి శుక్రవారం తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించారు. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు విచారణకు స్వీకరించింది. గతంలో అవినాష్ రెడ్డికి హైకోర్టు బెయిల్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి గతంలో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్ ను సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలైనా రద్దు మాత్రం కాలేదు. అయితే తాజాగా దస్తగిరికి వైఎస్సార్ జిల్లాలో బెదిరింపులు పెరిగాయి. దీంతో దస్తగిరి పదే పదే మీడియా ముందుకు వచ్చి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై త్వరలో విచారణ జరగనుంది.దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించిన తెలంగాణ హైకోర్టు విచారణకు స్వీకరించడంతో పాటు అవినాష్ రెడ్డి, సునీతారెడ్డికి నోటీసులు జారీ చేసింది. గతంలో సునీతారెడ్డి కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లి అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కోరారు. దీంతో ఇప్పుడు తెలంగాణ హైకోర్టు ఆమె అభిప్రాయం కోరుతూ నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆమె ఇచ్చిన వివరణ ఆధారంగా విచారణ జరిపి తదుపరి నిర్ణయం తీసుకోనుంది. అలాగే సీబీఐ కూడా ఈ పిటిషన్ పై తమ అభిప్రాయం చెప్పబోతోంది.

## తండ్రి ఆశీస్సులతో కదనరంగంలోకి జగన్



అమరావతి: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంటోంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు షెడ్యూల్‌ను విడుదల చేయబోతోంది కేంద్ర ఎన్నికల సంఘం. దీని తరువాత ఇక గ్రామస్థాయిలో ప్రచార హోరు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఉత్కంఠభరిత పోరు ఉండబోతోంది.ఎన్నికల షెడ్యూల్ విడుదల కాబోయే రోజే- అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అదే రోజున కడప జిల్లాలోని ఇడుపులపాయలో తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధిని సందర్శించనున్నారు. అక్కడే తుది జాబితా విడుదల చేస్తారని తెలుస్తోంది. వైఎస్ జగన్ కడప జిల్లా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఉదయం 10:45 నిమిషాలకు జగన్ తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరుతారు. 11:05 నిమిషాలకు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. 11:15కు గన్నవరం నుంచి కడపకు ప్రత్యేక విమానం టేకాఫ్ అవుతుంది.

***జిల్లా పార్టీ నేతలతో భేటీ***

మధ్యాహ్నం 12:05 నిమిషాలకు కడపకు చేరుకుంటారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు జగన్‌కు స్వాగతం పలుకుతారు. 12:15 నిమిషాలకు హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు బయలుదేరుతారు. 12:30కు అక్కడికి చేరుకుంటారు.

***ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో..***

మధ్యాహ్నం 12:40 నిమిషాలకు వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుంటారు జగన్. 12:55 నిమిషాలకు అక్కడే ప్రార్థనల్లో పాల్గొంటారు.

# సుస్థిరతకే పట్టం

**● దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశాం ● బిజెపి అభ్యర్థులను గెలిపించండి ● తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ప్రధానమంత్రి శ్రీకారం ● మోడీ భారీ రోడ్ షోకు పోటెత్తిన శ్రేణులు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. పదిరోజుల వ్యవధిలోనే మరోసారి తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ, శుక్రవారం నుంచి మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రానికి శుక్రవారం విచ్చేసిన మోడీకి బీజేపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి.ఇటీవల మరికొంత మంది బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం సాయంత్రం కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు ప్రధాని మోడీ. అక్కడ నుంచి నేరుగా రోడ్డు మార్గంలో మల్కాజిగిరి చేరుకున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో బీజేపీ విజయాన్ని కాంక్షిస్తూ మోడీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌సహా పలువరు బీజేపీ నేతలు పాల్గొన్నారు. మీర్జాల గూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు దాదావు 1.2 కిలోమీటర్ల మేర సాగిన భారీ ర్యాలీలో భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అశేష జనవాహినితో రోడ్లన్నీ కాషాయమయంగా మారాయి. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధాని మోడీ ముందుకు కదిలారు. ర్యాలీ ఆద్యాంతం మోడీ నామజపంతో మల్కాజిగిరి మార్మోగింది. కాగా, రోడ్‌షో అనంతరం రాజ్‌భవన్‌కు ప్రధాని పయనమ య్యారు. ఇక, శనివారం నాగర్‌కర్నూల్‌లో జరగనున్న బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ పార్లమెంట్‌స్థానాలు లక్ష్యంగా జరగనుంది. అలాగే మార్చి 18న ప్రధాని మోడీ జగిత్యాల బహిరంగ సభలో పాల్గొంటారు. కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి ఎంపీ స్థానాలే లక్ష్యంగా ఈ సభకు రూపకల్పన చేశారు. ఈ రెండు సభలకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని బీజేపీ నేతలు వెల్లడించారు. సందర్భంగా రోడ్ షోలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ భారతదేశంలో సుస్థిరత సాధించాలంటే భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్డీఏకు పట్టం కట్టాలని కోరారు. దేశంలో అన్ని వర్గాల కోసం తాము వివిధ రకాల పథకాలను ప్రారంభించి అమలు చేశామని అన్నారు. దేశ విదేశాలలో భారత దేశ ప్రతిష్ట ఇనుమడిచే విధంగా పరిపాలన సాగించామని కూడా అన్నారు.

తెలంగాణలోని మెజార్టీ పార్లమెంటు స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

## ఏపీకి వరాల జల్లు



అమరావతి: ఏపీలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. తెలుగుదేశం -జనసేనతో కలిపి కూటమిగా ఏర్పడిన భారతీయ జనతాపార్టీ రాష్ట్రానికి ఏ వరాలు ప్రకటించాలనే విషయమై సమాలోచనలు జరుపుతోంది. చిలకలూరిపేటలో ఈనెల 17వ తేదీన జరిగే బహిరంగసభలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖ రైల్వేజోన్ తోపాటు ప్రత్యేక హోదా గురించికానీ లేదంటే ఆర్థికంగా రాష్ట్రానికి వెసులుబాటు కల్పించే విషయానికి సంబంధించికానీ ప్రకటన చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్రమోడీ రైళ్ల అభివృాఎద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. తాజాగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో కొన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లకు స్టాప్స్ ఇచ్చారు. పూరీ–తిరుపతి(17479), తిరుపతి–పూరీ(17480), బిలాస్ పూర్–తిరుపతి(17481), తిరుపతి–బిలాస్ పూర్(17482) రైళ్లు ఇకనుంచి కొవ్వూరు స్టేషన్లలో కూడా ఆగనున్నాయి. ఈ స్టేషన్లలో ఎంత మంది ప్రయాణికులు ఈ రైళ్లు ఎక్కుతారు? ఎంత ఆదాయం వస్తుంది? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆశించినమేరకు పర్వాలేదనిపిస్తే భవిష్యత్తులో అలాగే కొనసాగిస్తారు. కొవ్వూరుకు సమీపంలోని రాజమండ్రలో రామేశ్వరం – భువనేశ్వర్ – రామేశ్వరం(20895/20896), హౌరా – పుదుచ్చేరి –హౌరా (12867/12868) రైళ్లకు హాల్ట్ ఇచ్చారు. రాష్ట్రంలోని మరికొన్ని స్టేషన్లలో కూడా కీలకమైన రైళ్లకు హాల్టింగ్ కల్పించారు.

## పారదర్శకంగా ఎన్నికలు




వెలగపూడి నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించేం దుకు మీడియా నిర్వహించాల్సిన కీలక పాత్రపై మీడియా మాధ్యమాలతో పాటు మీడియా ప్రతినిధులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖే ష కుమార్ మీనా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మీడియా మాధ్యమాలు, మీడియా ప్రతినిధులు అనుసరించాల్సిన విధి విధానాలను వివరించేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో మీడియా వర్కుషాపు జరిగింది. ఎన్నికల్లో మీడియా మాధ్యమాలు, మీడియా ప్రతినిధులు నిర్వహించాల్సిన పాత్రకు సంబందించి భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలు, మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీ, పెయిడ్ న్యూస్, మీడియా సెల్ పాత్ర, మీడియా ఫెసిలిటేషన్, యాక్సెస్, ప్రకటనలకు సంబందించి అనుమలు పొందడం తదితర అంశాలపై ఈ వర్కుషావులో ఆయన వివరించారు. అదనపు సీఈవో పి. కోటేశ్వరరావు, డిప్యూటీ సీఈవో ఎస్ మల్లిబాబు, సమాచార, పౌర సంబంధాల శాఖ ఉన్నత అధికారులతో పాటు అన్ని మధ్యమాలకు చెందిన మీడియా ప్రతినిధులు ఈ వర్కుషావులో పాల్గొన్నారు.

# అన్న హంతకులకు రక్షణ కల్పిస్తున్నాడు



కడప: అన్నా అని పిలిపించుకున్నవారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారని ఏపీ

**● జగనన్నా.. అద్దం ముందు నిల్చొని ప్రశ్నించుకోండి ● హంతకులు ఎవరో కాదు.. బంధువులే అని సాక్ష్యాలు ● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు ● జగన్ ఇంతలా దిగజారిపోతారని అనుకోలేదని వ్యాఖ్య**

పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీతాయేనని చెప్పారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌పై షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంతలా దిగజారిపోతారని అనుకోలేదని వ్యాఖ్యానించారు. హంతకులు ఎవరో కాదు.. బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయి. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తారా?ఇవాళ్టి వరకు హత్య చేసిన, చేయించిన వాళ్లకు శిక్ష పడలేదు. చివరి క్షణం వరకు చిన్నాన్న వైకాపా కోసమే పనిచేశారు. సాక్షిలో పైన వైఎస్ ఫొటో.. కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వ హననం. జగనన్నా.. అద్దం ముందు నిల్చొని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా? ఆయన వారసుడిగా మీరేం చేశారు? అని షర్మిల నిలదీశారు.

# జగనన్నా అంతఃకరణశుద్ధి అంటే అర్థం తెలుసా?

**● నాతండ్రి హత్య కేసులో నిందితులకు శిక్షపడాలని పోరాడుతున్నా ● నాపై నింద మోపుతారా ? మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి ● మమ్మల్ని పట్టించి ఆ బహుమతి అందుకోండి ● మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె సునీతా నర్రెడ్డి ● వైసీపీ పునాదులు వివేకా, కోడికత్తి శ్రీను రక్తంలో ఉన్నాయని విసుర్లు ● ప్రజలారా.. మీరు ఎటువైపు ఉంటారు? స్పందించండని వినతి**



కడప: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు లో నిందితులకు శిక్షపడాలని పోరాడుతున్న తనపై నింద మోవుతారా అని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి ప్రశ్నించారు. హత్యతో తన కుటుంబానికి సంబంధముంటే ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. వివేకానందరెడ్డి జీవితాంతం వైఎస్ఆర్ కోసమే పనిచేశారని చెప్పారు. ఉమ్మడి కుటుంబానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. ఫ్యాక్షన్, హింసను తగ్గించాలని నిత్యం ఆలోచించేవారని చెప్పారు. వివేకానందరెడ్డి మనకి దూరమై ఐదేళ్లయింది. ఆయనకు అంత కీడు ఎలా తలపెట్టారని ఆలోచిస్తున్నప్పుడే జగనన్న సీఎం అయ్యారు. ప్రజలందరికీ న్యాయం చేస్తానని ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అది చూసి మనమంతా గర్వపడ్డాం. జగనన్నను ఒక ప్రశ్న అడుగుతున్నా.. అంతఃకరణశుద్ధిగా అంటే అర్థం తెలుసా? వివేకాను చంపిన వారికి, చంపించిన వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత మీకు ఉంది. ఇప్పటివరకూ హంతకులకు శిక్షపడేలా ఎందుకు చేయలేదు? మీ ప్రమాణాన్ని ఎందుకు నిలబెట్టుకోలేదు.? మేం ఈ నేరం చేశామని చెప్పడం మీకు ఎబ్బెట్టుగా లేదా? ప్రభుత్వంలో ఉండి.. మాపై ఆరోపణలు చేయడమేంటి? హంతకులను పట్టిస్తే రూ.5 లక్షలు ఇస్తామని సీబీఐ ప్రకటించింది. జగనన్నా.. మమ్మల్ని పట్టించి ఆ బహుమతి అందుకోండి. పదేపదే మాపై ఆరోపణలు చేయడానికి మీకు సిగ్గుగా లేదా? సాక్షి పత్రికలో మాపై నిందలు వేస్తూ వార్తలు రాస్తున్నారు. సాక్షి ఛైర్‌పర్సన్ భారతికి ఓ విన్నపం.. మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి. ఆధారాలు ఉండీ పోలీసులకు ఇవ్వకపోవడం నేరం. అన్నం పెట్టిన చేతిని నరకడం.. వ్యక్తిత్వం మీద బురద జల్లడం దారుణం. మాపై నిందలు వేసినా.. సీతాదేవిలా నిర్దోషిత్వం నిరూపించుకుంటాం. మీ కోసం నిరంతరం పని చేసిన వివేకాను మర్చిపోయారా? తండ్రిపోయిన బాధలో తల్లడిల్లుతున్న కుమార్తె ఒకవైపు ఉన్నారు.. చంపినవాళ్లు, చంపించినవాళ్లు, వాళ్లను కాపాడుతున్న వాళ్లు మరోవైపు ఉన్నారు. ప్రజలారా.. మీరు ఎటువైపు ఉంటారు? దిగ్భ్రాంతిలో ఉండిపోతారా? మీకు స్పందించే అవకాశం వచ్చింది.. స్పందించండి. వైకాపా పునాదులు వివేకా, కోడికత్తి శ్రీను రక్తంలో ఉన్నాయి. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీ భవిష్యత్ కోసం బయటకు రండి. రాకపోతే ఆ పాపం మీకు చుట్టుకుంటుంది అని సునీత వ్యాఖ్యానించారు.

## వైసీపీలో చేరిన ముద్రగడ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఏపీలో గోదావరి రాజకీయం ఆసక్తి పెంచుతోంది. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ వైసీపీలో చేరారు. తాడేపల్లి లో జరిగిన ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ముద్రగడ పద్మనాభం కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఇదిలా ఉండగా టీడీపీ, జనసేన పొత్తుతో గోదావరిలో కావు ఓటింగ్ పైన ఆశలు పెట్టుకున్నారు. మూడు పార్టీల కూటమితో 2014 ఎన్నికల్లో గెలవటంతో తిరిగి అదే రికార్డు రిపీట్ అవుతుందని ఆశిస్తున్నారు. అయితే, అనూహ్యంగా ముద్రగడ వైసీపీలో ఎంట్రీతో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. సీఎం జగన్ గోదావరి జిల్లాల్లో ఇతర పార్టీల చేరికల పైన ఫోకస్ చేసారు. ముద్రగడ పాత్ర రానున్న రోజుల్లో కీలకం కానుంది.ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరటంతో ఆయన భవిష్యత్ పాత్ర పైన చర్చ మొదలైంది. కావు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పోరాటం చేసారు. చంద్రబాబు హయాంలో తునిలో కావు రిజర్వేషన్ల కోసం నిర్వహించిన సభ తరువాత కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. కొద్ది రోజల క్రితం వరకు ముద్రగడ జనసేనలో చేరుతారనే ప్రచారం సాగింది. అయితే, నాదెండ్ల మనోహర్ ఒత్తిడితోనే సాధ్యపడలేదనే ప్రచారం ఉంది. తాడేపల్లిగూడెం సభలో పవన్ కళ్యాణ్ కావు నేతలైన ముద్రగడ పద్మనాభం, చేగోండి హరిరామజోగయ్యలను పరోక్షంగా కామెట్ చేయడంపై కావుల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఇప్పుడు ముద్రగడ వైసీపీలో చేరటం తో గోదావరి జిల్లాలో పార్టీక కలిసి వస్తుందనే అంచనాలు ఉన్నాయి.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
సంపుటి 17 | సంచిక 141
శనివారం | 16 మార్చి 2024 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం శుద్ధ సప్తమి రా.2.38, రోహిణి రా.9.03 వ్యర్జ్యం మ.1.10 నుంచి 2.44 వరకు తిరిగి మ.2.5 నుంచి 4.17 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 వరకు



# కవిత అరెస్ట్

- కొరడా ఝుళిపించిన ఈడి
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు
- ఢిల్లీలో సైతం కొనసాగుతున్న విచారణ
- విస్తృత తనిఖీలు, భారీ భద్రత
- బీఆర్ఎస్ ఆందోళనలు, ఉద్రిక్తత

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత నివాసంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులకు దిగారు. విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం అరెస్టు చేశారు. లోక్సభ ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో సంభవించిన ఈ పరిణామం బీఆర్ఎస్ ను కలవరపాటు కు గురిచేసింది. ఈ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి గులాబీ పార్టీ పావులు కదుపుతున్న ఈ పరిస్థితుల్లో, సాక్షాత్తూ బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కుమార్తెపై ఈడీ కొరడా ఝుళిపించడం చర్చనీయాంశమౌతోంది. కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ఇదే కేసులో రెండు మూడుసార్లు ఈడీ విచారణను ఎదుర్కొన్నారు కూడా. ఆ తరువాత కూడా ఆమెకు నోటీసులు అందాయి. విచారణకు హాజరు కావాల్సి ఉంటుందంటూ నోటీసులు అందాయి.



వివరాలు-9లో

## ఎన్నికల షెడ్యూల్‌కు
# రంగం సిద్ధం

- షెడ్యూల్‌కు కౌంట్ డౌన్
- నేడు ప్రకటించనున్న ఈసీ
- మధ్యాహ్నం మూడు గంటలకు కమిషనర్ల భేటీ
- ఇక హోరా హోరీ


9లో

దేశ వ్యాప్తంగా పార్లమెంట్..ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఎన్నికల సంఘంలో కొత్తగా నియమితులైన ఇద్దరు కమిషనర్లు బాధ్యతలు స్వీకరించారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల సంసిద్ధత పైన కీలక సమీక్ష చేస్తున్నారు. రేపు (శనివారం) మధ్నాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముహూర్తంగా ఖరారైంది. ఏపీలో తొలి విడతలోనే పోలింగ్ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.



## మలుపులు తిరుగుతున్న వివేకా కేసు

- అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కేసు విచారణకు స్వీకరణ
- ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అప్రూవర్ దస్తగిరి

వివరాలు-2లో

## తండ్రి ఆశీస్సులతో కదనరంగంలోకి జగన్

- కడప టూర్ షెడ్యూల్ ఖరారు
- ఎన్నికల షెడ్యూల్ రోజే జాబితా విడుదల చేయనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- సొంత జిల్లాలో పార్టీ ముఖ్యులతో భేటీ కానున్న సీఎం


2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

ఘన స్వాగతం పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తదితరులు

హైదరాబాద్ చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. శంషాబాద్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, సి.ఎస్. శాంతి కుమారి, అధికారులను రాష్ట్రపతి అభినందించారు. తెలంగాణ అభివృద్ధిపై ముర్ము ఆరా తీశారు.

## వంద రోజుల పాలన


6లో

- ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్న సర్కార్
- గడువు పూర్తి కావడంతో రాజకీయ వర్గాలు, ప్రజల్లో చర్చ
- ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,
- ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలు

# సుస్థిరతకే పట్టం

- దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశాం
- బిజెపి అభ్యర్థులను గెలిపించండి
- తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ప్రధానమంత్రి శ్రీకారం
- మోడీ భారీ రోడ్ షోకు పోటెత్తిన శ్రేణులు


2లో

తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. పదిరోజుల వ్యవధిలోనే మరోసారి తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ, శుక్రవారం నుంచి మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

## అంతా ఇంతే!



తేదీ ప్రకటిస్తారు గానీ ముందు మీరొచ్చి భోజనం చేయండి

# యువతకు శరగోపం

- ముస్లింలకు తీరని ద్రోహం చేసింది జగనే
- ముస్లింల పథకాల రద్దు చేశాడు...దాడులు చేయించాడు
- బీజేపీతో పొత్తుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలి
- చరిత్రలో నిలిచేలా చిలకలూరిపేట సభ
- నేతల టెలీ కాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

బీజేపీతో పొత్తు ప్రకటన అనంతరం వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని, పూర్తి స్థాయిలో దాన్ని తిప్పికొట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు సూచించారు. ముస్లింలకు జగన్ ఏమీ చేయలేక మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు కాపాడింది టీడీపీనే అని, పార్టీ తరపున నాడు న్యాయస్థానంలో వాదించేందుకు న్యాయవాదులను నియమించామని గుర్తు చేశారు. పార్టీ నేతలతో శుక్రవారం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...మతసామరస్యాన్ని కాపాడామన్నారు.


2లో

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి


9లో

- పేదలందరికీ నాణ్యమైన విద్యనందించాలి
- పాఠశాలల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి
- టెట్ నిర్వహించడం హర్షణీయం
- మెగా డీయస్సీ అంటే 11 వేలు కాదు.. 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

## రాబడి రెట్టింపు



- అధికార యంత్రాంగానికి డిప్యూటీ సీఎం దిశా నిర్దేశం
- పేదవానిపై భారం పడొద్దు
- ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేయాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సూర్య
హైదరాబాద్
శనివారం
16 మార్చి 2024
4

# సంపాదకీయం

editpage@suryaa.com

దేశ రక్షణకు సుశిక్షితులైన సైనికులు ఎంత అవసరమో, దేశ భద్రత విషయంలో వారు వినియోగించే నాణ్యమైన అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామాగ్రీ, యుద్ధ పరికరాలు లాంటివి కూడా అతి ముఖ్యమైనవే అని గమనిం చాలి. ఆయుధ సామాగ్రిని ఉత్పత్తి చేసే గురుతర బాధ్యతలను ప్రతిష్టాత్మక దేశ 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' చేబడుతున్నది. దాదాపు గత రెండున్నర శతాబ్దాలుగా, సగర్వంగా నూతనోత్సాహంతో ముందుకు సాగుతున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల పాత్ర దేశ రక్షణరంగంలో అమోఘమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. 1775లో స్థాపించబడిన 'భారత ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' కేంద్ర కార్యాలయమైన 'ఆయుధ భవన్' కలకత్తాలో ఉన్నది. ఈ బోర్డు పరిధిలోకి దేశవ్యాప్తంగా విస్తరించబడిన 41 ఆర్డినెన్స్ ఫాక్టరీలు, 9 శిక్షణ సంస్థలు, 3 ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు, 5 ప్రాంతీయ భద్రత నియంత్రణ కేంద్రాలు విశిష్ట సేవలు అందిస్తున్నాయి. 18 మార్చి 1802 రోజున కలకత్తా సమీపాన 'కోసిపోర్' వద్ద ప్రారంభమైన భారత రక్షణ పరికరాల తయారీ కేంద్రం ప్రపంచంలోనే 37వ, ఆసియాలో 2వ, దేశంలో అతి పెద్ద పురాతన ఘన చరిత్రగల ప్రభుత్వరంగ పరిశ్రమలుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు నిలుస్తున్నాయి. వీటి ద్వారా అతి ముఖ్యమైన రక్షణరంగ పరికరాలు (ఆయుధాలు, విడిభాగాలు, రసాయనాలు,

## స్వదేశీ ఆయుధాల తయారీకి చిరునామా ఆర్డినెన్స్ ఫాక్టరీలు

ఆర్టిల్లరీ, అమ్యునిషన్, రక్షణ పరికరాలు లాంటి) తయారు చేయబడుతున్నాయి. రక్షణశాఖలోని త్రివిధ దళాలైన ఆర్మీ, నావీ, వాయు సేనలకు అవసరమైన నాణ్యమైన మందుగుండు సామాగ్రి, ఆయుధ పరికరాలను తయారు చేసి సకాలంలో సరఫరా చేయడం జరుగుతుంది.

దేశ భద్రతలో త్రివిధ దళాలతో పాటు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకునే సందర్భంగా ప్రతి ఏటా 18 మార్చిన 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే లేదా ఆయుధ సామాగ్రి ఉత్రత్తి పరిశ్రమ దినం' పాటించుట జరుగుతోంది. త్రివిధదళా లకు వెన్నెముకగా నిలిచిన నాలుగో బలగంగానే కాకుండా సాయుధ దళాలకు బలాన్ని చేకూర్చే ఆయుధ కేంద్రాలుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశ రక్షణ మంత్రిత్వశాఖలోని రక్షణ ఉత్పత్తుల విభాగం పరిధిలో పని చేసే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ద్వారా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆయుధ విడిభాగాలు, రసాయనాలు, విస్ఫోటన పదార్థాలు, పారాచూట్లు, తోలు/వస్త్ర ఉత్పత్తులు, ఆయుధ పరిశోధనలు, పరీక్షల నిర్వహణ, అభివృద్ధి, మార్కెటింగ్, గ్రెనేడ్లు, మైన్స్, మెసైల్స్, రాకెట్ లాంచర్స్, మిలిటరీ వాహనాలు, ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలు, లాజిస్టిక్స్ లాంటి అనేక నాణ్యమైన భూతల, గగన, సముద్ర తల వ్యవస్థలకు సంబంధించిన ఉత్పత్తులను తయారు చేస్తున్నది. దేశ త్రివిధ దళాలకే కాకుండా 30కి పైగా దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సేవలు వెలకట్టలేనివి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్న ప్రభుత్వ రక్షణశాఖ సంస్థగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు అనాదిగా ఖ్యాతి గాంచింది.

18 మార్చి రోజున జరిగే 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే' వేదికగా బోర్డు ఉత్పత్తి చేసిన ఆయు ధాలు, రక్షణ పరికరాలు, ఆర్టిల్లరీ, రైఫిల్స్, గన్స్, పారాచూట్లు లాంటివి ప్రదర్శించడంతో పాటుగా కవాతుల నిర్వహణ, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆయుధ శ్రీ, ఆయుధ దేవి, ఆయుధ భూషన్, ఆయుధ రత్న లాంటి అవార్డులు కూడా అందిస్తారు. అసాధారణ సేవలు అందిస్తున్న 'సాయుధ దళాల వెనుక బలీయశక్తి (ఫోర్స్ బిహైండ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్)'గా పేరు గడించిన ఆయుధ సామాగ్రి ఉత్పత్తి కేంద్రాలైన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు దేశ రక్షణ రంగాలకే వెన్నెముకలుగా నిలుస్తున్నాయని మరువరాదు. 'ఫోర్త్ ఆర్మ్ ఆఫ్ డిఫెన్స్'గా పేరుగాంచిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు పరిధిలో 80,000లకు పైగా ఉద్యోగులు అవిశ్రాంత సేవలు అందిస్తున్నారు. దేశ రక్షణలో తెర వెనుక నిలిచి విశేష సేవలు అందిస్తున్న ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కృషికి దేశ ప్రజలు గర్వపడుతూ, ఆయుధ నిర్మాతలను కృతజ్ఞతలను తెలియజేద్దాం

# నమ్మకంపై దెబ్బ

ఎన్నికల ముంగిట్లో ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేయడం ఆశ్చర్యకరం.ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉండగా, మున్ముందు ప్రధాన ఎన్నికల అధికారి గా అయ్యే అవకాశం ఉండగా హఠాత్తుగా ఆయన వ్యక్తిగత కారణాలు చెప్పి రాజీనామా చెయ్యడం అనుమానాస్పదం.ఇంకో వారంలో సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రకటింపబడనున్న వేళ ముగ్గురు సభ్యుల కమిషన్ లో ఒక్కరే మిగలడం అసాధారణం.ఎన్నికల సన్నాహాలు ఊపందుకున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక ఘట్టానికి పూర్తి బాధ్యత తీసుకునే వ్యవస్థ కు ఈ రాజీనామా వల్ల పరపతి కోల్పోయే స్థితి వచ్చింది. వత్తిడులు ఎదురై అభిప్రాయ బేధాలు పొడచూపి జరుగుతున్న పరిణామాలేమోనన్న సందేహాన్ని పెంచే సంఘటన ఇది. ఇప్పుడు కొత్త గా ఇద్దరు సభ్యులు ఎంపిక కావాలి.ఇద్దర్నీ ప్రభుత్వమే ఎన్నుకున్నట్టవుతుంది.ఎందుకంటే ఆ ప్రక్రియ లో న్యాయమూర్తి పాత్ర ను తొలగించి ప్రధాని,మరో కేంద్రమంత్రి,ప్రతిపక్ష నాయకుడు ఉండేలా పార్లమెంట్ చట్టం చేసింది.ముగ్గురు సెలక్టర్ల లో ఇద్దరు అధికార పార్టీ వారే కనుక వారి మాట నెగ్గుతుంది.ఇలా ఒక రాజ్యాంగ సంస్థ లో కీలకాధికారులు ముగ్గురూ అధికార పార్టీ పట్ల మొగ్గు గలవారే ఉంటారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సమయంలో ఇలా మార్పులు చేయాల్సి రావడం, అధికార పక్షం పట్ల మొగ్గు చూపే అవకాశం ఉన్న రీతిలో నియామకం జరగడం మొత్తం ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రజలకు నమ్మకాన్ని దెబ్బ తీస్తుంది. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడం,జరుగుతాయన్న నమ్మకం ప్రజల్లో, పార్టీల్లో ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిది.ఇప్పటికే పలు సంస్థలు ఆ నమ్మకాన్ని సడలించేలా వ్యవహరిస్తున్నాయి.ఉదాహరణకి ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని,వాటి వివరాలు చెప్పమని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ను సుప్రీం ఆదేశించగా సదరు బ్యాంకు అందుకోసం మూడు నెలల గడువడిగింది...వివరాలు కాగితాల మీద రాసుకున్నాం కాబట్టి టైం పడుతుందని కుంటి సాకులు చెప్పూ.ఎవరైనా నమ్మేదేనా ఇది? ఈ లోగా ఎన్నికలు పూర్తయిపోవా? ఈ రాజీనామా వ్యవహారం కూడా అలాంటిదే.త్ ఈజ్ నాట్ వెల్.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

# అమెరికాతో పెట్టుకుంటే మటాషే

■ అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తి ■ అంతరిక్షం లో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని విజయాలు ■ అమెరికాపై మాటలతో, విమర్శలతో దాడి తప్ప ప్రత్యక్ష్యంగా ఏం చేయవు ■ దేశాలను పైకి తేవాలన్నా, అదఃపాతాళానికి తొక్కలన్నా మాకే సాధ్యమన్న ధీమా ■ అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోని దేశాలెన్నో

కనుమ ఎల్లారెడ్డి
93915 23027



ఈ విశ్వంలోనే అమెరికా అత్యంత బలోపేతమైన దేశం. అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తిలోనూ తిరుగులేనిది. అంతరిక్షం లో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని కార్యాలను చేపట్టి విజయం సాధించటం అమెరికా సోత్తు. విశ్వమంతా ఏకమైన అమెరికా కించిత్ కూడ తొణకదు. ఆ మాటకొస్తే ఏ దేశం కూడ దాని ముందు నిలువడానికి కూడ సాహోసించదు. మాటలతో, విమర్శలతో అమెరికాపై దాడి చేస్తుంటాయే కాని ప్రత్యేక్ష్యంగా ఏమి చేయజాలవు. ఖండాలు ఏకమైన దుర్భేధ్యమైన దాని కోట బీటలు వారదు. అమెరికా పౌరులకు కాని అమెరికాను సందర్శించటానికి వచ్చిన విదేశీ పౌరులకు కాని నష్టం వాటిల్లితే తగిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా పౌరులకు ఇతర దేశాల నుంచి పొరపాటున ఏమైనా జరిగితే మాత్రం దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పౌరులు భయభక్తులతో నడచుకుంటారు. దేశాలను పైకి తేవాలన్నా, అదఃపాతాళానికి తొక్కలన్నా అది అమెరికా కే సాధ్యం. అందు నిమిత్తం ఏ దేశం కూడ అమెరికా తొ పోరు సల్పడానికి సిద్ధంగా ఉండవు. ఒక వేళ ఏదయినా అమెరికాకు నష్టం వాటిల్లితే మాత్రం దాని పర్యవసానాలు తీవ్రాతి తీవ్రం. ఉదాహరణకు జపాన్ ఉండబట్టలేక అమెరికాలోని పెరల్ హార్బర్ పై దాడి చేసి చంకలు గుద్దుకుంటుటే అమెరికా వేచి చూసింది. ఆ దేశంలోని హిరోషిమ, నాగసాకి పై బాంబు దాడి చేసి, అమెరికా అంటే ఏమిటో రుచి చూపించింది ఇప్పటికీ ఆ దాడిని చూసి, ఆ సంఘటన గుర్తుకు వచ్చి, ఆనాటి సన్నివేశాలను చూసి జపాన్ భీతిల్లి పోతోంది.అయితే జపాన్ పునర్నిర్మాణం కష్టం అనుకుంటున్న తరుణంలో, ఎవరికీ సాధ్యం కాని రీతిలో జపాన్ ప్రజలు కష్ట పడి, తమ శక్తి సామర్థ్య లను, సాంకేతికతను అందిపుచ్చు కుని జపాన్ ను ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దారు. అంటే అక్కడి ప్రజల నేర్పరితనం అటువంటిది. అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోలేదు. అందుకే ఇప్పటికీ అమెరికాను పల్లెత్తు మాట జపాన్ అనదు, అనలేదు కూడ. జపాన్ దారిలోనే ఎన్నో దేశాలు ఉన్నాయి. అమెరికాను ఏ దేశం కూడ కలలో కూడ దెబ్బ తీయలేదు. ఆసియా ఖండం లో చైనా, భారత్ పెద్ద దేశాలు అయినా అమెరిక తొ సయోధ్యనే పెంచుకుంటున్నాయి. చైనా కొంచెం విర్ర వీగిన అది మాటల వరకే. ఆ కోవలోకే ఉత్తర కొరియా కూడ వస్తుంది. చైనా, ఉత్తర కొరియా ఏకమైన అమెరికా ముందు నిలువలేవు. ఆ సంగతి వాటికి కూడ తెలుసు. అందుకే పాక్ ఈ రెండు దేశాల పంచన చేరుతుంది, అటు అమెరికా తొ కూడ స్నేహం పెంచుకుంటుంది. ఒకప్పుడు అమెరికాను ఎదుర్కోవాలి అంటే సోవిట్ రష్యా నే దీటు అనే పేరు వినపడింది.. అప్పట్లో అమెరికా, రష్యా కొన్ని ధీటైనా కార్యకలాపాలు చేశాయి. ద్వి ధ్రువ ప్రపంచం అనే విధంగా అమెరికా, రష్యా దేశాలు ప్రచ్చన్న యుద్ధం ) కొనసాగించాయి. రాజ్యలను తన గుప్పిటిలో పెట్టుకున్న దేశంగా సామ్రాజ్య వాద దేశంగా అమెరికా ఉంటే, సామ్య వాద దేశంగా కమ్యూనిస్టు దేశంగా రష్యా రూపాంతరం చెందాయి. ఆ తరుణంలో అమెరికా పంచన కొన్ని దేశాలు, రష్యా పంచన కొన్ని దేశాలు చేరడం మొదలు పెట్టాయి. ఇక ఇండియా వంతు వచ్చేసరికి అప్పటి ప్రధాని నెహ్రూ అలీనవిధానం మప్రకటించాడు. దీనినే 'నామ్ ' అంటాం. మేము తటస్త విధానం అనుసరిస్తాం అన్నాడు. పాక్ విషయానికి వస్తే అది జిత్తుల మారి వైఖరి అనుసరించింది అని చెప్పవచ్చు. అమెరికా, రష్యా వత్తిడి చేయటం తో అది గోడ మీద పిల్లి వాటం ప్రదర్శించింది. అది చూసి ఇండియా పాక్ కు తెలుపు ఏదో నలుపు ఏదో తెలియని కబోధి పాత్రను పోషించింది

అని వ్యగ్యంగా అనడంతో పాక్ అమెరికా వైపు దూకేసింది. అప్పటి నుంచి వాటి స్నేహం మొదలైయింది.ఈ తరుణం లో అంతర్జాతీయ రాజకీయాలు మారిపోయాయి. రష్యా, భారత్ ల మధ్య అపురూప స్నేహం ఏర్పడటం, రష్యాకు బాసటగా భారత్, భారత్ కు బాసటగా రష్యా నిలిచాయి. ఇదే అదనుగా పాక్, అమెరికా బంధం బలపడింది. అనేక శిఖరాగ్ర సమావేశాలలో కాశ్మీర్ మాదే అనే తప్పుడు మాటను తీసుకువచ్చి అదే పాట పాడుతోంది. ఇదంతా అమెరికా తన పక్షం ఉందనే మిషతోనే సాగింది. అయితే వాస్తవాలు నిదానంగా, క్రమక్రమంగా అమెరికాకు తెలియటంతో అమెరికా కూడ భారత్ నే విశ్వసించింది.

పాక్ లో ఉగ్రవాదం పెట్రేగి పోవడం తో అది భారత్ పై నెట్టాలి అని చూసి భంగ పడింది. ఇదంతా అమెరికా గమనించింది. పాక్ పరిస్థితి కుడితి లో పడ్డ ఎలుక లా అయింది. అప్పుడప్పుడు చైనా, భారత్ ను కవ్వి స్తుండటంతో పాక్, చైనా కు దగ్గర అయింది. ఇప్పుడిప్పుడే ఉత్తర కొరియా, చైనా, రష్యా దగ్గరై అమెరికా ప్రాభవం తగ్గించాలి అని చూశాయి. కాని అది సాధ్యపడలేదు. ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, బెల్జియం మొదలగు బలమైన దేశాలు అమెరికాకే మద్దతు. ఒక్క ఆసియాలో మాత్రం చైనా, పాక్ దేశాలు ఒకటయితే భారత్ ,అమెరికా స్నేహం బలపడింది. అమెరికా, భారత్ కు తోడు అవడంతో పాక్ , మెల్లగా అమెరికా దగ్గరకు చేరింది. ఏనాడూ ఒకటి కాని చైనా, ఉత్తర కొరియా, రష్యా లు కొన్ని, కొన్ని సందర్భాలలో వాటి వైఖరి నచ్చక మిన్న కుండిపోయాయి. ఈ దిశలో రష్యా, ఉక్రైన్ యుద్ధం సంభవించటం, ఉక్రైన్ కు అమెరికాఆయుధాలు సరా ఫర చేస్తుండటంతో , ఉక్రైన్ లొంగక దీటుగా పోరాటం చేయడం ఆశ్చర్య ము కలిగించింది.

అమెరికా ఆయుధ సంపత్తి చూసే ఉక్రైన్ రెచ్చిపోతోంది. రష్యా కు అదే మింగుడ పడటం లేదు. అమెరికా ఆయుధాల ముందు రష్యా ఆయుధాలు డీల పడ్డాయి. ఉక్రైన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఉండటం తో పరోక్షంగా అమెరికాదే పై చేయి అనిపిస్తోంది. ఈ యుద్ధం అంతా అటు చైనా, ఇటు ఉత్తరకొరియా గమనిస్తూ ఉన్నాయి.

ఉక్రైన్ కు అమెరికా క్షిపణులు, ఆయుధాలు, డ్రోన్లు వచ్చి చేరడం తో యుద్ధం భీకరంగా సాగుతోంది. అందుకే చైనా, ఉత్తర కోరియాలు అమెరికా పై దాడి చేయకుండా కేవలం మాటల తుటల ద్వారా దాడి చేస్తూ ఆనందిస్తున్నాయి.అమెరికా తలచు కుంటే ఉక్రైన్ దే పై చేయి అవుతుంది. కాని రష్యా కింద కొన్ని దేశాలు చేరి అమెరికా పై దాడి చేయవచ్చు. కాని అమెరికా తో పెట్టుకుంటే కోలుకోలేని స్థితి లో ఉంటామని ఆయా దేశాలు గ్రహించి ఉండవచ్చు. అందు నిమిత్తమే చైనా, ఉత్తర కొరియా లు కూడ మౌనంగా వుండిపోయాయి. అమెరికా తో పెట్టుకుంటే వినాశనమే తప్పా ప్రయోజనం ఉండదు. ఎంత సేపు స్నేహ వైఖరి తో సాగాల్సిందే. ఒక వేళ అమెరికాను ఏకాకి గా చేయాలి అన్నా ఏ దేశం ముందుకు రాదు.

ఎందుకంటే సుశిక్షిత్తు లైన సైనికులు, ఏ దేశానికి లేని క్షిపణులు, డ్రోన్లు, బాంబులు వీటికి తోడు అత్యద్భుత టెక్నికల్ నేపథ్యం, మంచి నెట్ వర్కు అమెరికాకు సొంతం. ఎంత టెక్నికల్ నాలెడ్జి లేనిది అంతర్జాతీయ ఉగ్రవాది అయిన ఓసామా బిన్ లాడెన్ ను పట్టుకోవడంలో, అప్పటి అధ్యక్షుడు ఓబమా లైవ్ లో చూడటం ఏ దేశానికి సాధ్యం కాదు. అతడు అమెరికాకు చేసిన నష్టం చూసి, పౌరులు మరణించటం చూసి అమెరికా తట్టుకోలేక ఓసామా లాడెన్ అంతం చూసింది. అందుకే అందరూ అంటారు అమెరికా తో పెట్టుకుంటే వినాశనమే అని. ఇటువంటి వ్యాఖ్య నే అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడ "అమెరికా పౌరులకు ఎవరైనా, ఏ దేశమైన నష్టం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు " ఈ మాటలు సత్యం. అందు నిమిత్తమే ఏ దేశం కూడ అమెరికా వైపు కన్నెత్తి కూడ చూడలేవు . మాటలు, విమర్శలు చేయాల్సిందే తప్పాఆ దేశానికి ఏ విధంగా నష్టం కలిగించలేవు.అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికి విశ్వంలో అమెరికా నే పెద్దన్న.

# మోడీ వెర్షన్ 3.0 వికసించేనా?

■ 2024 లో విజయం కోసం పావులు కదుపుతున్న కమలనాథులు ■ అటకెక్కిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల హామీ ■ నొట్ల రద్దు చేసి నల్లధనం బయటకి తీసుకువస్తామన్న హామీ ఎక్కడ? ■ అభివృద్ధిని పక్కన పెట్టి వేల కోట్లు వెచ్చించి విగ్రహాలు ఎవరికోసం? ■ రైతు ను రాజు చేస్తామని కొత్త రైతు చట్టాలు తెచ్చి ఇబ్బంది పెడుతోంది ఎవరు?

కిరణ్ ఫిషర్
7989381219



దేశంలో ఇప్పుడు నలుమూలల రాజకీయం వాడి వేడి చర్చ నడుస్తోంది, 2024 లో విజయం కోసం రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నారు, ఇప్పుడు బీజేపీ తెగ ప్రచారం చేస్తుంది, ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం కోసం అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించారు, మోడీ వెర్షన్ 3.0 వికసిత భారత్ గా వికసిస్తుందా లేదా అనేది మనం తెల్సుకోవాలి. బీజేపీ ఇప్పుడు కనీసం వాళ్లకు 370 పైగా సీట్లు వాళ్ళవే అని నిక్కచ్చిగా చెప్తున్నారు, ఒక పక్క ఎండిఎ మరియు ఇండియా కూటమి లు ఏర్పడ్డాయి, కూటమి లో కూడా సరైన విధానం వల్ల అధికారం కోసం ప్రయత్నాలు ప్రారంభించారా అనేది ఉన్నది, అసలు ఎవరి బలం ఎంత అనేది తెలుసుకోవాలి.బీజేపీ గత బీజేపీ అధికారం లోకి రాగానే పెద్ద మొత్తం లో హామీలు ఇచ్చింది, దేశంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా చూపిస్తా అని చెప్పింది, అది చేయలేదు, రైతులకు మేలు చేస్తా అనీ చెప్పి కార్పోరేట్ నీ బలోపేతం చేసింది, నొట్ల రద్దు చేసి నల్లధనం బయటకి తీసుకువస్తారు అని చెప్పింది ప్రతి ఒక్కరి ఖాతా లో డబ్బులు జమఅవుతాయని ప్రతి ఒక్కరు తీసుకోవాలి అనీ ప్రగల్బలు పలికి నేటికీ నల్లధనం తీసుకు రాలేక పోయింది ఇదంతా కార్పొరేట్ బతికించే పనులు బీజేపీ అవలంబించడం చేసింది, కొన్ని కోట్లు బ్యాంక్ లను లూటీ చేసిన దొంగలను ఇండియా కి తీసుకు రాలేక పోయింది, దేశం బడ్జెట్ అభివృధి కోసం కాక వేల కోట్లు వెచ్చించి విగ్రహాలు పెట్టింది, నాణ్యమైన విద్య కోసం ఎలాంటి మార్పులు చేర్పులు తీసుకు రాలేదు, వికసిత భారత్ ఎలా అవుతుంది. హామీలు నెరవేర్చక పోలేదు.నల్ల రైతూ ను రాజు చేస్తా అని చెప్పి రైతు చట్టాలు తెచ్చి రైతులను చాలా రకాలుగా ఇబ్బందుల పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది బీజేపీ నే అని చెప్పాలి, నేటికీ మినిమం సపోర్ట్ ప్రైస్ కోసం రైతులు ఇంకా ఢిల్లీ లో పోరాటం చేస్తున్నారు, అయిన కూడా వారికి న్యాయం చేయలేని స్థితిలో ఉన్నది ప్రభుత్వం,మరీ ఏమి చెప్పి మూడో సారి అవకాశం ప్రజలు ఇస్తారు, రైతులకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నది బీజేపీ పార్టీ అని చెప్పవచ్చు.కోవిడ్ కట్టడి విఫలం: బీజేపీ పార్టీ రెండో దశ గెలిచిన తరువాత ప్రపంచాన్ని కుదిపేసిన మహమ్మారి కోవిడ్ ను కట్టడి చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అని చెప్పాలి, వ్యాధి ను తేలికగా తీసుకొని దేశం లో సరిగ్గా వైద్యం సౌకర్యాలు లేక, ఆక్సిజన్ కొరత వల్ల కొని వందల ప్రాణాలు కోల్పోయారు, ముందస్తు చర్యలు తీసుకోక పోవటం దీనికి ప్రధాన కారణం గా చెప్పవచ్చు, మరీ ఈ సారి ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతారు చూడాలి.యూసీసీ అమలు: బీజేపీ పార్టీ మరల మూడో సారి ఎన్నికల్లో గెలిస్తే వాళ్ళు కచ్చితంగా యూసిసి నీ ఖచ్చితంగా అమలు చేసి తిరుతారు, గతంలో 370 రద్దు, కొత్తగా సిటిజెన్ షిప్ బిల్, ఎన్ ఆర్ సి లాంటివి అమలు చేసే దిశగా బీజేపీ అడుగు వేస్తుంది, మరీ ఇదిలా ఉండగా అయిన కూడా రాబోయే ఎన్నికల్లో కనీసం 370 సీట్లు మావే అని నొక్కి మరీ చెప్తున్న పార్టీ బీజేపీ, మరీ అంత బలంగా ఉన్నది.ఇండియా కూటమి: ప్రత్యర్ధి బీజేపీ నీ ఎదుర్కోవడానికి కూటమి ఏర్పడింది, దానిని నడిపించే సరైన నాయకులు లేకపోలేదు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గట్టి పోటీ ఇస్తుంది అనే చెప్పాలి, ఇటీవల కాలంలో రాహుల్ జొడో యాత్ర, మొదలు పెట్టాడు, చూడాలి మరి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నీ నమ్మి వేస్తారో మరల బీజేపీ కి అవకాశము ఇస్తారో తెలియదు. మూడో సారి అవకాశం కోసం బీజేపీ పార్టీ చూస్తుంది అని చెప్పవచ్చు.

# లంచం తీసుకొని ఓటేయడం నేరమే

లంచం తీసుకొని చట్టసభలలో ఓటు వేయడం నేరం అవుతుందని ఇటువంటి సందర్భంలో ఒక పార్లమెంటు సభ్యుడు లేదా రాష్ట్ర శాసనసభ సభ్యుడు ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందలేరని సీతాసోరెన్ వర్సెస్ కేంద్రప్రభుత్వం కేసులో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు ఎఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్, పిఎస్ నరసింహ, జెబి పార్డివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రాలతో కూడిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వీరికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2) మరియు 194(2) వర్తించవని తెలిపింది. పీవీ నరసింహారావు కేసులో 1998 నాటి సుప్రీంకోర్టు తీర్పును ధర్మాసనం కొట్టేసింది. చట్టసభల్లో సభ్యులు డబ్బులు తీసుకున్నా, విచారణకు మినహాయింపు ఉంటుందని అప్పట్లో సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. నేడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యంలో చట్టం ముందు అందరూ సమానమే అనడానికి ఒక ఉదాహరణగా నిలిచిపోనుంది. గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయంతో నిర్ణయాన్ని వెలువరించడం గమనార్హం. ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతి, లంచగొండితనం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. ఓటు వేయడానికి లేదా సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో మాట్లాడేందుకు లంచం తీసుకునే పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ్యులు ప్రాసిక్యూషన్ నుండి తప్పించుకోలేరని సుప్రీం కోర్టు సోమవారం తన 1998 తీర్పును (జె యం యం లంచం కేసు) తోసిపుచ్చింది. లంచం పార్లమెంటరీ ప్రత్యేకాధికారం ద్వారా రక్షించబడదని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పులో పేర్కొంది. ఒక ప్రజాప్రతినిధి చట్టసభలో ఓటేసేందుకు లంచం స్వీకరించిన, స్వీకరించేందుకు అంగీకరించిన క్షణంలోనే నేరానికి పాల్పడ్డట్టు లెక్క. సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో ప్రసంగం చేయడానికి లేదా ఓటు వేయడానికి లంచం తీసుకున్నారనే



ఆరోపణలపై శాసనసభ్యుడికి మినహాయింపునిచ్చే పివి నరసింహ కేసు తీర్పుతో మేము విభేదిస్తున్నాము అని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. ఓటు కోసం లేదా శాసనసభలో ప్రసంగం కోసం లంచం తీసుకున్న పార్లమెంటు మరియు శాసనసభ సభ్యులకు రాజ్యాంగ మినహాయింపును తొలగిస్తూ 1998 నాటి కీలక తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది.

### అప్పట్లో ఏమి జరిగింది :

1993 లో అప్పటి ప్రధాన మంత్రి పి వి నరసింహారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 265-251 తేడాతో వీగిపోయిన సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కొంతమంది జె యం యం మరియు జనతాదళ్ (అజిత్ సింగ్ )కి చెందిన యంపీల బృందం లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని నేరపూరిత కుట్ర ఆరోపిస్తూ సిబిఐ ముందు ఫిర్యాదు దాఖలైంది. అజిత్ సింగ్ ఓటింగుకు దూరంగా ఉన్నారు. ఆరోపించిన లంచం ఇచ్చినవారు మరియు లంచం తీసుకునే వారిపై ఢిల్లీలోని ప్రత్యేక న్యాయమూర్తి విచారణతో ప్రాసిక్యూషన్ ప్రారంభించగా తమ అభియోగాలను కొట్టివేయాలని నిందితులు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. కాని నిందితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధులుకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. వీరు ఆర్టికల్ 105 (2) ప్రకారం ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందారు. 2012 రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేయడానికి సీతాసోరెన్ లంచం తీసుకున్నారని ఆరోపించబడింది. అయితే చివరికి ఆమె సొంత పార్టీ అభ్యర్థికి ఓటు వేసింది. దీని తర్వాత సిబిఐ ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ కల్పించాలని 1998 నాటి తీర్పును ఉటంకిస్తూ చార్జిషీట్ మరియు క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని సోరెన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆరోపించిన లంచం ఇచ్చిన వ్యక్తికి అనుకూలంగా సోరెన్ ఓటు వేయలేదని, అందువల్ల ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ పొందే అర్హత లేదని పేర్కొంటూ క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. సుప్రీం కోర్టును ఆశ్రయించగా నేటి తీర్పు వెల్లడైంది.

### రాజ్యాంగ అధికరణాలు ఏమి చెపుతున్నాయి:

ఆర్టికల్ 105(2) ప్రకారం పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో గాని పార్లమెంటరీ కమిటీలలో గాని ఏమీ మాట్లాడినా, యే విధంగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వీలు లేదు. అదేవిధంగా పార్లమెంటరీ అథారిటీ యొక్క అనుమతితో సభా కార్యక్రమాలను రిపోర్టులను ఓటింగ్ వివరాలను ఇతర పత్రాలను ఎవరు ప్రచురించినా ఆ వ్యక్తిపై న్యాయస్థానంలో ఏ విధముగా నైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. ఆర్టికల్ 194(2) శాసన సభ్యుడు శాసనసభలో గానీ శాసనసభా కమిటీలలో గాని ఏమి మాట్లాడినా ఈ విధముగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానములో ఏ విధమైన చట్టపరమైన చర్యలును తీసుకొనుటకు వీలులేదు.

– జనక మోహన రావు దుంగ
8247045230

## రష్యా అధ్యక్ష ఎన్నికలకు కేరళలో పోలింగ్

తిరువనంతపురం: రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే.. ఈ ఎన్నికల కోసం మన దేశంలోని కేరళ (లో పోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరులు ఇక్కడి నుంచే అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు వేసేందుకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు. తిరువనంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్)లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. రష్యా అధ్యక్ష ఎన్నికలకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం. ఇక్కడి నుంచే కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పౌరులు ఉత్సాహం చూపిస్తుండటం ఆనందంగా ఉంది అని ఆయన వెల్లడించారు. మార్చి 17 వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్ కు ప్రత్యర్థులుగా కేవలం ముగ్గురు అభ్యర్థులనే అక్కడి కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్స్కీ, న్యూ పీపుల్ పార్టీ వ్లాదిస్లవ్ దవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోలోయ్ ఖరితోనోవ్ పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ క్రెమ్లిన్ అనుకూలురే అని తెలుస్తోంది. వ్లాదిమిర్ పుతిన్ రెండు దశాబ్దాలకుపైగా అధికారంలో కొనసాగుతున్నారు. సోవియట్ పాలకుడు జోసెఫ్ స్టాలిన్ కన్నా ఎక్కువకాలం పాటు పదవిలో ఉన్న వ్యక్తిగా నిలిచారు. ప్రస్తుత ఆరేళ్ల పదవీకాలం ఈ ఏడాదితో ముగియనున్న నేపథ్యంలో అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. ఎక్కువ సార్లు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా రాజ్యాంగ సవరణ చేసి మరీ.. పుతిన్ మూడోసారి పోటీ పడుతున్నారు. ఈసారీ ఆయన విజయం ఖాయంగానే కన్పిస్తోంది. దీంతో 2030 వరకు ఆయన పదవిలో ఉండనున్నారు. ఆ తర్వాత మరో ఆరేళ్ల కాలానికీ పుతిన్ పోటీ చేసే అవకాశముంది.



# పూర్తి డేటా ఇవ్వరెందుకు?



**● ఎన్నికల బాండ్ల కేసులో ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం ● అన్ని వివరాలను వెల్లడించాలని ఇచ్చిన తీర్పు పాటించరా? ● ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని హుకుం**

**● బ్యాంకుకు నోటీసులు జారీ - 18వ తేదీకి విచారణ వాయిదా**

డిల్లీ: ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్ పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బీఐ తమకు సమర్పించలేదని ఈసీ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడం లేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే పేర్కొన్నా.. మీరు ఎందుకు ఇవ్వలేదు అని కోర్టు ప్రశ్నించింది.
దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బీఐని ఆదేశించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఈసీకి అందజేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది.
ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఈసీ గతంలో రెండు సార్లు సీల్డ్ కవర్‌లో సమర్పించింది. అయితే, ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత ఐదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఈసీకి అందజేయాలని ఎస్‌బీఐని ఆదేశించిన సుప్రీం.. అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఈసీకి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టుకు ఆశ్రయించింది. గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఆ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఈసీకి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది

## మహిళలను మోసం చేయడంలో
# డీఎంకే, కాంగ్రెస్‌లు దిట్టలు

**● మాజీ సీఎం జయలలితతో డీఎంకే ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసు**
**● ఆ పార్టీల నేతల ప్రవర్తనపై ప్రధాని మోడీ తీవ్ర వ్యాఖ్యలు**
**● కన్యాకుమారిలో పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని**



డీఎంకే, కాంగ్రెస్లకు మహిళలను మోసం చేయడం, అవమానించడం మాత్రమే తెలుసునని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. తమిళనాడు మాజీ సీఎం జయలలితతో డీఎంకే ప్రజలు ఎలా వ్యవహరించారో తమిళనాడు ప్రజలకు తెలుసునని ప్రధాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ను తీసుకురావడానికి తాము చేపట్టిన చర్యను కూడా డీఎంకే నాయకులు ప్రశ్నించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఎంకే, కాంగ్రెస్ మహిళా వ్యతిరేకులని ఆరోపించారు. తమిళనాడు లోని కన్యాకుమారి లో పలు ప్రాజెక్టులను మోదీ ప్రారంభించిన తర్వాత ప్రతిపక్ష పార్టీలపై ఈ వ్యాఖ్యలు చేశారు. 1991లో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 'ఏక్తా యాత్ర' ప్రారంభించానని మోదీ తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాజాగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రయాణించానని వెల్లడించారు. భారతదేశాన్ని విభజించాలనుకునే వారిని జమ్మూ కాశ్మీర్ ప్రజలు తిరస్కరించారని, తమిళనాడు ప్రజలు కూడా అలాగే చేస్తారని తాను నమ్ముతున్నట్లు మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాదు నాకు తమిళం రాకపోవడం బాధగా ఉందన్నారు. కానీ నాకు తమిళ భాష అంటే చాలా ఇష్టమని చెప్పారుఢిల్లీ లో కొత్త పార్లమెంటు భవనంలో తమిళ సంస్కృతికి చిహ్నమైన పవిత్రమైన సెంగోల్ ను ఏర్పాటు చేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కానీ ఈ వ్యక్తులు దానిని కూడా బహిష్కరించారని, వారు సెంగోల్ స్థాపనను ఇష్టపడలేదని ఆరోపించారు. జల్లికట్టును అత్యంత ఉత్సాహంగా జరుపుకునేందుకు మార్గం సుగమం చేసింది మా ప్రభుత్వమేనని అన్నారు. తమిళనాడు భవిష్యత్తుకు డీఎంకే మాత్రమే శత్రువు కాదని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. తూత్తుకుడిలో చిదంబరనార్ పోర్టును ప్రారంభించిన తర్వాత మా ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తోందని చెప్పారు. ఆధునిక ఫిషింగ్ బోట్ల కోసం వారికి ఆర్థిక సహాయం అందించడం నుంచి కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్ పరిధిలోకి తీసుకురావడం వరకు, వారి అవసరాలను తీర్చామని వెల్లడించారు. డీఎంకే నేతృత్వంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎత్తిచూపుతూ 2జీ కుంభ కోణంతో ప్రజల సొమ్మును దోచుకున్నారని అన్నారు. ఒకవైపు బీజేపీ సంక్షేమ పథకాలు.. మరో వైపు మీ వద్ద ఇండియా అలయన్స్ స్కామ్ జాబితా ఉంది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తమిళ నాడులోని డీఎంకే – కాంగ్రెస్ కూటమి దురహంకారాన్ని బద్దలు కొట్టనుందని మోదీ అన్నారు.

## న్యాయమూర్తిగా మంద మురళి

**హైకోర్ట్ రిజిస్ట్రార్ నుంచి పదవీ బాధ్యతల స్వీకరణ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బడుగు, బలహీన వర్గాల ముద్దుబిడ్డ, సీనియర్ న్యాయవాది మంద మురళీ ముదిరాజ్ న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. గజ్వేల్ /హకీమ్ పేట్ సికిందరబాద్ చెందిన మంద మురళీ శుక్రవారం ఉదయం 10 వ నెంబరు స్పెషల్ ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (నాంపల్లి కోర్టు)గా పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించిన సీనియర్ న్యాయవాది కి న్యాయాధికారి పదవి రావడము పై తోటి న్యాయవాదులు మిత్రులు ముదిరాజ్ బంధు మిత్రులు అంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు .. భవిషత్ లో మరెన్నో పదవులు పొందాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ హై కోర్టు రిజిస్ట్రార్‌కి, నాంపల్లి కోర్టు మెట్రొపా లిటన్ సెషన్స్ జడ్జి, చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ నాంపల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నా పై ఎంతో నమ్మకంతో పదవీ భాధ్యతలు అప్పగించిన నందున.. విధులు సక్రమముగా నిర్వహిస్తా నాని ప్రమాణ పూర్వకంగా తెలియజేశారు.

# అలా అనుకోవటం ఊహాగానమే

**● ఎలక్టోరల్ బాండ్లపై స్పందించిన నిర్మలా సీతారామన్**

**● ఈడీ, సీబీఐ దాడుల తర్వాతే కొన్ని కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయనటం సరికాదు**



డిల్లీ: ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన వివరాలు బహిర్గతం అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల సంఘానికి వివరాలు సమర్పించగా.. వాటిని ఈసీ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అయితే, ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయని పలువురు గుర్తు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. విరాళాలకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దాడులకు సంబంధం ఉందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాగానం అంటూ నిర్మలా సీతారామన్ కొట్టి పారేశారు. ఈడీ.. కంపెనీల తలుపులు తడితే తమను తాము రక్షించుకోవడానికి ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశారనుకోవడం ఊహాగానమే అవుతుంది. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా ఈడీ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి కదా! దాన్నేమనాలి? అని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చిన విరాళాలు మొత్తం భాజపాకే వెళ్లాయని చాలా మంది భావిస్తున్నారు. భాజపాతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలకు కూడా వెళ్లాయి కదా! అని సీతారామన్ అన్నారు. పూర్తి వివరాలు సమర్పించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించించడం గురించి ప్రస్తావించగా.. ప్రస్తుతం ఆ అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. కోర్టు అడిగిన వివరాల సంగతి ఎస్‌బీఐ చూసుకుంటుందన్నారు. ఎన్నికల బాండ్ల స్కీమ్ గురించి మాట్లాడుతూ.. గత వ్యవస్థలోనూ లోపాలు ఉన్నాయి కదా అని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. తనకంటే ముందు ఆర్థిక మంత్రిగా పనిచేసిన అరుణ్‌జైట్లీ మునుపటి కంటే మెరుగైనదిగా భా వించి ఈ ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు కొనుగోలు చేసిన బాండ్లు నేరుగా రాజకీయ పార్టీల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## సీఏఏకు వ్యతిరేకంగా పిటిషన్లు

**● విచారించేందుకు సుప్రీం ఓకే**
**● పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకమన్న ముస్లిం లీగ్**
**● ముస్లిమేతరులకు మాత్రమే దేశ పౌరసత్వాన్ని కల్పించడమా**



డిల్లీ: కొత్తగా నోటిఫై చేసిన పౌరసత్వ సవరణ చట్టం అమలుపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లు విచారించేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు అంగీకరించింది. మార్చి 19న విచారణ ఉంటుందని వెల్లడించింది. ఆ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకూ దాని అమలును నిలిపివేయాలని కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మన దేశ పౌరసత్వాన్ని కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై నోటిఫికేషన్ ఇచ్చింది. దీనిపై కొన్నివర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీని అమలును నిలిపివేయాలని తన పిటిషన్‌లో పేర్కొంది. అలాగే అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. మంగళవారం దీనిపై వాదనలు వింటాం. మొత్తం 190కి పైగా కేసులు ఉన్నాయి. అన్నింటినీ విచారిస్తాం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్ల తరపు న్యాయవాదులకు వెల్లడించింది.

# వంద రోజులకు చేరిన కాంగ్రెస్ పాలన




**● ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్న సర్కార్ ● గడువు పూర్తి కావడంతో రాజకీయ వర్గాలు, ప్రజల్లో చర్చ ● పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పేరిట 13 హామీలు ● ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ● ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలు ● రైతు భరోసా, విద్యా భరోసా, పింఛన్ల పెంపుపై దృష్టి సారించని సర్కారు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. శుక్రవారం నాటితో కాంగ్రెస్ పాలనకు వంద రోజులు పూర్తి కానుండటంతో, ప్రభుత్వ పనితీరుపై రాజకీయ వర్గాలు, ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే విమర్శనాస్త్రాలు గుప్పించాయి. ఇంత స్వల్ప వ్యవధిలో ప్రభుత్వ పనితీరును అంచనా వేయడం సరికాక పోయినా, ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రకటన చేయడం చర్చకు తావిచ్చింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పేరుతో 13 హామీలను పొందుపరిచింది. ఈ 13 పథకాల అమలుకు ఏటా దాదావు రూ.1.30 లక్షల కోట్లు అవసరమని నివుణులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం వీటికి బడ్జెట్‌లో రూ.53 వేల కోట్లే కేటాయించింది. దీనిపై అప్పట్లోనే విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా ఇప్పటివరకు ఐదు హామీలను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఇంకా ఎనిమిది హామీలు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం తీవ్రమవుతున్న తాగునీరు, విద్యుత్ సమస్యలను కూడా ప్రభుత్వం అధిగమించాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు వంద రోజుల్లో తాను సాధించిన విజయాలను వివరిస్తూ ప్రభుత్వం గురువారం ప్రగతి నివేదిక విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన రెండోరోజే డిసెంబర్ 9న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఆ తర్వాత 50 రోజులకు పైగా సమయం తీసుకుని ఫిబ్రవరి 28న మరో రెండు పథకాలు షురూ చేసింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించింది. అనంతరం 12 రోజుల సమయం తీసుకుని మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. పార్లమెంటు ఎన్నికల కోడ్‌కు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించడంతో, ఆరు గ్యారంటీల్లో అమలు కాకుండా మిగిలిన 8 హామీల అమలు లోక్‌సభ ఎన్నికల తర్వాతేనని అర్థమవుతోంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు విషయమై ప్రజల్లో వ్యతిరేకత లేకపోయినా ఒకింత అసంతృప్తి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికలకు ముందు అందరికీ పథకాలు అందజేస్తామని చెప్పి.. ఇప్పుడు తెల్ల రేషన్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తు పేరుతో లబ్ధిదారుల సంఖ్యలో కోత విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు ఎలాంటి లబ్ధీ పొందనివారు, భవిష్యత్తులో ప్రారంభించే పథకాల్లోనైనా తమకు లబ్ధి కలుగుతుందో లేదోననే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సంక్షేమ పథకాల అమలుకు ఏదో ఒక కొలబద్ధ ఉండాలి కదా... అందుకే తెల్ల రేషన్‌కార్డు నిబంధన అమలు చేస్తున్నామంటూ ప్రభుత్వం వివరణ ఇవ్వడం గమనార్హం. రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ప్రకటించింది. మహాలక్ష్మి పేరుతో రూపొందించిన తొలి గ్యారంటీలోని మొదటి అంశం ఇదే. ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 1.65 కోట్ల మంది మహిళలున్నారు. వీరిలో పింఛన్లు పొందుతున్న 26 లక్షల మంది పోను మిగిలిన వారికి నెలకు రూ.2,500 చొప్పున ఇవ్వాలంటే ఏటా రూ.41,700 కోట్లు కావాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మరో ప్రధాన గ్యారంటీ రైతు భరోసా. రైతులకు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలతో పాటు క్వింటాలు వరికి రూ.500 బోనస్ ఇందులోని ప్రధాన హామీలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసినా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వలేదు. అయితే వచ్చే వర్షాకాలం సీజన్ నుంచి దీనిని అమలు చేయవచ్చని తెలుస్తోంది. రైతు భరోసా అమలు చేయాలంటే ఏటా కనీసం రూ.34 వేల కోట్లు కావాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని పేదలు అత్యంత ఆతురతతో ఎదురుచూస్తున్న మరో గ్యారంటీ చేయూత. ఈ గ్యారంటీ కింద రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాల్సి ఉంది. దీని కోసం 46 లక్షలకు మందికి పైగా పేదలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కాగా చేయూత పథకాన్ని అమలు చేయాలంటే ఏటా రూ.18 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టాల్సి రానుంది. యువ వికాసం గ్యారంటీలో భాగంగా ఇంటర్ నుంచి వృత్తి విద్యా కోర్సుల వరకు అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు ఫీజుల నిమిత్తం రూ.5 లక్షల విలువైన విద్యాభరోసా కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ ఆ కార్డు ఎలా ఇస్తారు? ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందా? వడ్డీ ఎవరు భరిస్తారు? లాంటి వాటిపై ఇప్పటికీ స్పష్టత లేదు. ఆరు గ్యారంటీల్లో భాగంగా తొలుత ప్రారంభించింది ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి. ఈ పథకం ప్రారంభించే నాటికి ఆర్టీసీ బస్సుల్లో సగటు ఆక్యుపెన్సీ రేషియో 66 శాతం మాత్రమే. కానీ పథకం ప్రారంభమయ్యాక అది క్రమంగా వంద శాతానికి చేరుకుంది. ఇప్పటివరకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన మహిళల సంఖ్య 25 కోట్లను మించిపోయింది. ఈ సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఇక గృహజ్యోతి కింద తొలి నెలలో లబ్ధి పొందిన వారి సంఖ్య తక్కువగానే ఉంది. రాష్ట్రంలో 200 యూనిట్లలోవు విద్యుత్‌ను వినియోగిస్తున్న గృహ కనెక్షన్ల సంఖ్య 95.23 లక్షలు కాగా, తెల్ల రేషన్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తుల పేరుతో లబ్ధిదారుల సంఖ్య సగానికి పైగానే తగ్గిందని తెలుస్తోంది. మరోవైపు ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రంలోని 20 లక్షల మందికి ఇళ్ల సౌకర్యం కల్పించాలన్నది లక్ష్యం కాగా, ప్రస్తుతం సొంత స్థలం ఉన్న వారికి రూ.5 లక్షల నగదు సాయం పథకాన్ని ప్రారంభించారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా ప్రారంభమైంది. ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల కోసం 1.25 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. అయితే ఇందులో డూప్లికేషన్లు, ఇప్పటికే లబ్ధి పొందిన దరఖాస్తులు కూడా ఉన్నాయని ప్రభుత్వం చెవుతోంది. ఇదిలావుంటే అసలు చాలా మంది ప్రజలు ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేదు. దీంతో తెల్ల రేషన్‌కార్డు ఉన్నప్పటికీ పథకాల లబ్ధి పొందలేకపోవడం గమనార్హం.
ప్రతి నాలుగు నెలలకోసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వం చెవుతోంది. ఈ లెక్కన ఏప్రిల్ నెలాఖరులో మరోమారు ప్రజాపాలన నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరు గ్యారంటీల అమలుపై విమర్శలు గుప్పిస్తున్నాయి. 100 రోజుల్లో అమలు సాధ్యం కాదని తెలిసీ ఎందుకు గ్యారంటీ ఇచ్చారని ప్రశ్నిస్తున్నాయి. వంద రోజులు పూర్తయిన తర్వాత పోరాట కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరిస్తున్నాయి.

## మా కుల వృత్తికి రక్షణ కల్పించండి

**బీసీ కమిషన్ ఛైర్మన్‌కు నాయీబ్రాహ్మణుల వినతి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మా కుల వృత్తిని కాపాడాలని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కమిటీ బీసీ కమిషన్ చైర్మన్ మొరౌ పెట్టుకున్నారు. ఇతర కులస్తులు మా కులవృత్తిపై దాడి చేస్తూ మా జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ను కలవడం జరిగింది. నాయి బ్రాహ్మణ వృత్తిని తామే చేసుకునే విధంగా జీవోను విడుదల చేయాలని గవర్నమెంట్ కు సిఫారసు చేయవలసిందిగా బీసీ కమిషనర్ ను కోరడం జరిగింది. దీనికి బీసీ కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి బిసి మంత్రి ని కలిసి చర్చించి తప్పకుండా జీవోను ఇంప్లిమెంట్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 . రాష్ట్ర అధ్యక్షులు పాల్వ శ్రీనివాస్ నాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ కోడిచెర్ల. రాష్ట్ర సెక్రటరీ సుదర్శన్ దేశాయి. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నరసింహులు సిటీ సెక్రటరీ శ్రీనివాస్ నాయి పాల్గొనడం జరిగింది.

# జపాన్‌లో భూకంపం

**● అప్రమత్తమైన అధికారులు ● అణు ప్లాంట్ మూసివేత**



టోక్యో: జపాన్ లో అణుకేంద్రం ఉన్న ఫుకుషిమా ప్రాంతంలో మరోసారి భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఫలితంగా అక్కడ ఉన్న అణు విద్యుత్తు ప్లాంట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. 2011లో వచ్చిన సునామీ కారణంగా ఇది తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఏఎల్‌పీఎస్ ట్రీటెడ్ వాటర్ డిశ్చార్జి కేంద్రంలో ఎటువంటి సమస్య తలెత్తలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్లాంట్‌ను మూసివేశాం అని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ నిర్ణయంతో దైచీ అణు విద్యుత్తు కేంద్రం నుంచి వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదల చేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. ఇక్కడ ఎటువంటి రేడియేషన్ లీకులను గుర్తించలేదని టెప్కో చెబుతోంది. మానిటరింగ్ పోస్టులో రీడింగ్స్ కూడా సాధారణంగా ఉన్నట్లు పేర్కొంది. గతేడాది ఆగస్టులో టెప్కో ఇక్కడి నుంచి శుద్ధి చేసిన వ్యర్థ జలాలను మెల్లగా పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయడం మొదలుపెట్టింది. ఈ కేంద్రంలో 540 ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన జలాలు ఉన్నాయి. 2011 ప్రమాదం తర్వాత దైచీ అణు కేంద్రం నుంచి వీటిని సేకరించారు. జపాన్ ఏటా వందల కొద్దీ భూకంపాలను ఎదుర్కొంటోంది.

## సీఏఏ చట్టంపై అమెరికా ఆందోళన

**పరిశీలిస్తున్నామంటూ కీలక ప్రకటన**

వాషింగ్టన్ : దేశవ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టం ని అమలు చేస్తున్నట్టు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. అప్పటి నుంచి దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. మోదీ సర్కార్ మాత్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లో ఈ చట్టం అమలుని పరిశీలిస్తున్నట్టు వెల్లడించింది. మార్చి 11వ తేదీన భారత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సిఏఏపై ఆందోళన చెందుతున్నట్టు చెప్పింది. మార్చి 11వ తేదీన భారత ప్రభుత్వం సిఏఏని అమల్లోకి తీసుకొస్తూ నోటిఫికేషన్ ఇవ్వడంపై కాస్త ఆందోళనగానే ఉంది. ఈ చట్టాన్ని ఎలా అమలు చేస్తారన్నదే ముఖ్యం. అందుకే చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం. ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కుల ప్రకారం దేశంలో ప్రతి ఒక్క మతానికీ స్వేచ్ఛ ఉండాలి. అందరికీ ఒకే విధమైన న్యాయం జరగాలి అని మాథ్యూ మిల్లర్, స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి అన్నారు. అటు అమెరికాలోని హిందువులంతా సిఏఏ అమలుని స్వాగతించిన నేపథ్యంలోనే అమెరికా ఇలాంటి ప్రకటన చేయడం కీలకంగా మారింది. నిజానికి దేశవ్యాప్తంగా ఎప్పటి నుంచో పౌరసత్వ సవరణ చట్టం గురించి చర్చ జరుగుతోంది. ఐదేళ్ల క్రితమే కేంద్రం ఈ బిల్‌ని తీసుకొచ్చినప్పటికీ అప్పటి నుంచి అమలుకి ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. అమలు చేస్తామని ఐదేళ్ల క్రితమే ప్రకటించింది కేంద్రం. ఆ సమయంలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు భగ్గుమన్నాయి. అటు పశ్చిమ బెంగాల్‌లోనూ నిరసనలు జరిగాయి. ఆ తరవాత కొవిడ్ సంక్షోభం రెండేళ్ల పాటు వెంటాడింది. ఫలితంగా అమలులో ఆలస్యం జరిగింది. ఇప్పుడు సరిగ్గా లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. వెంటనే అమల్లోకి తీసుకొస్తున్నట్టు మార్చి 11న ప్రకటించింది.



# ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందు

**● కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**● ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ముస్లింలకు 4శాతం రిజర్వేన్లు రద్దు చేస్తామని మోదీ, అమిత్ షా అంటున్నారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు రద్దు చేయడం మోదీ, అమిత్ షా వల్ల కాదు, ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా చూసే బాధ్యత మాది అని ఆయన పేర్కొన్నారు. మైనారిటీ స్కూళ్లకు, రెసిడెన్షియల్స్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసింది. అన్ని రంగాల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పిస్తున్నాంఅని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఏపీపీఎస్సీలోని అక్రమాల్లో
# జగనే ప్రధాన ముద్దాయి

**● ప్రతిష్టాత్మకమైన సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు ● సర్వీస్ కమిషన్‌లో అక్రమాలతో విద్యార్థుల కలలు నాశనం ● హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలి? ● సవాంగ్, సీతారామాంజనేయులు, ధనుంజయ్ రెడ్డిపై విచారణ చేయాలి ● పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన చంద్రబాబు**




అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఏపీపీఎస్సీలో చోటు చేసుకున్న అక్రమాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డే ప్రధాన ముద్దాయి అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రతిష్టాత్మకమైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను రాజకీయ వునరావాస కేంద్రం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోని అక్రమాలతో విద్యార్థుల కలలను ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడిందే కాకుండా....హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలని ప్రశ్నించారు. ఐపీఎస్ లు గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులుతో పాటు ధనుంజయ్ రెడ్డిపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణ చేయాలన్నారు. ఏపీపీఎస్సీలోని అక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.....ఏపీపీఎస్సీలో చోటు చేసుకున్న అక్రమాలపై 5 కోట్ల మంది ప్రజలు ఆలోచించాలి. దుర్మార్గుల పాలనలో ఎంత బరితెగింవు ఉంటుందో ఇదొక ఉదాహరణ. రాష్ట్ర యువతకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే బాధ, ఆవేదన కలుగుతున్నాయి. యువత ఆశలను చంపి, జీవితాలను నాశనం చేస్తున్నారు. ఇలాంటి దుర్మార్గాలను ఏం చేసినా తప్పులేదు. తెలియక తప్పు చేస్తే క్షమించవచ్చు..కానీ కావాలని యువత గొంతు నులిమే క్రూర మృగాలను క్షమించకూడదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఎంపికై ప్రజలకు సేవ చేయాలన్నది కొందరి కల. పేదరిక నిర్మూలన కోసం పనిచేయాలన్నది వారి ఆలోచన. అన్ని శాఖలకు సంబంధించిన ముఖ్యమైన పోస్టులు ఇక్కడ నియామకాలు చేస్తారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమించడానికి నీతి, నిజాయితీ, సమర్థత ఉన్న వారిని తీసుకుంటారు. నియామకాల్లో రాజీపడితే బోర్డే నాశనం అవుతుంది. నాడు ఛైర్మన్ గా ఉన్న ఉదయ్ భాస్కర్ ఎవరో కూడా నాకు తెలీదు...సమర్థులు ఎవరో వడగట్టి మంచి వ్యక్తిని తీసుకున్నాం. అని గుర్తు చేశారు.

**వైసీపీ కార్యాలయంగా ఏపీపీఎస్సీ**

గౌతమ్ సవాంగ్...ఒక టెయింటెడ్ క్యారెక్టర్ అధికారి. నాడు రాజధాని ప్రాంతానికి నేను వెళ్తుంటే నాపై రాళ్లు, చెప్పులు వేయించారు. కోపంతో కొందరు వచ్చి నిరసన తెలిపారు అని చెప్పిన దుర్మార్గుడు ఈ గౌతమ్ సవాంగ్. ఒక డీజీపీగా నాడు అనే మాటేనా ఇది.? డీజీపీగా తప్పించాక ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమించారు. ఏపీపీఎస్సీని రాజకీయ వునరావాస కేంద్రంగా మార్చారు.

ఇది వైసీపీ కార్యాలయమా.? జీ.వి.సుధాకర్ రెడ్డి అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ నేత. జగన్ తాత రాజారెడ్డి అన్న ప్రభాదాస్ మనవడు సుధీర్...ఇతనే అక్రమాలకు సూత్రదారి..కేంద్ర బిందువు. సోనీవుడ్, సీవీ శంకర్ రెడ్డి, సెలీనా లాంటి చెత్త వ్యక్తులను తీసుకొచ్చి సభ్యులుగా పెట్టారు. తల్లిదండ్రులు పడ్డ కష్టం, ఆశలను నాశనం చేశారు. నేను సీఎంగా ఉన్నప్పుడు 2018 డిసెంబర్ 31న 162 గ్రూప్ 1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. 30 డిప్యూటీ కలెక్టర్లు, 28 డీఎస్పీలతో పాటు ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు జరిగాయి. కానీ నియామకాలు, సాంప్రదాయాలకు ఈ ప్రభుత్వం తిలోదకాలు తెచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ మూల్యాంకనం కాకుండా డిజిటల్ మూల్యాంకనం చేశారు. అభ్యర్థులు కోర్టును ఆశ్రయిస్తే మ్యాన్యువల్ మూల్యంకనం చేయాలని జస్టిస్ సోమయాజులు 2021 అక్టోబర్ 1న ఆదేశాలు ఇచ్చారు. నిరుద్యోగులు ఎంత కష్టపడ్డారో నేను చూశాను. అడ్వకేట్ కోసం చందాలు వేసుకుని పోరాడారు. అయినా వారిని సీతారామాంజనేయులు వేధించారు. హాయ్ ల్యాండ్ లో మ్యాన్యువల్ మూల్యాంకనం కోసం సీతారామాంజనేయులు ఆదేశాలు ఇచ్చారు. గౌతమ్ సవాంగ్ వచ్చాక...2021 డిసెంబర్, 2022 ఫిబ్రవరిలో జరిగిన మాన్యువల్ వ్యాల్యూషన్ ఫలితాలు తొక్కిపెట్టి నచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. మొదటి సారి చేసిన వ్యాల్యూషన్ వివరాలు దాచిపెట్టి రెండో సారి వ్యాల్యూయేషన్ చేయాలని గౌతమ్ సవాంగ్ ప్రభుత్వానికి రికమెండ్ చేశాడు. ఇది ఏపీపీఎస్సీ రూల్ నెంబర్ 3(9)కి వ్యతిరేకం. మొదటి సారి చేసిన వ్యాల్యూషన్ వివరాలు దాచిపెట్టి 2022 మార్చిలో వ్యాల్యూయేషన్ ప్రారంభించినట్లు కోర్టకు తప్పుడు అఫిడవిట్లు సమర్పించారు. రెండోసారి వ్యాల్యూషన్ కు ఇచ్చినట్లు డాటాటెక్ మెథడెక్స్ కు సీతారామాంజనేయులు రాసిన లేఖే ఆధారంఅంటూ చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో పలు అంశాలను ప్రస్తావించారు. సర్కార్ తీరుపై మండిపడ్డారు.

# ఫలించిన కమ్మ నేతల వత్తిడి

**● మెట్టు దిగిన రాష్ట్ర సర్కారు ● తెలంగాణలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు ● 52 నెంబర్ జీవోను జారీ చేసిన ప్రభుత్వం ● కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ● సర్కార్‌పై ఒత్తిడి తెచ్చి సక్సెస్ అయిన తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కమ్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 52వ నంబర్ జీవోను జారి చేసింది. కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జీవోలో పేర్కొనడం జరిగింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పై మరోవైపు తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్య వేదిక నాయకులు హర్ష వ్యక్తం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్య వేదిక నేతలు కృతజ్ఞతలు తెలపనున్నారు. ఢిల్లీ వేదికగా కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు ప్రధాన్యత, కమ్మవారి ఆవేదనపై ముఖ్యమంత్రికి మీడియా ముఖంగా విజ్ఞాపన చేసిన తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్య వేదిక నాయకుల దృఢ సంకల్పం నేపథ్యంలో సర్కారు సానుకూలంగా స్పందించడమే కాకుండా కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో సైతం విడుదల చేయడం విశేషం. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పై కీలకంగా వ్యవహరించిన కమ్మ రాజకీయ ఐక్య వేదిక సహా,కాంగ్రెస్ పార్టీలోని పలువురు కమ్మ నేతలు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్ష వ్యక్తం చేశారు. కమ్మ నేతల ఒత్తిడితో కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా హర్ష వ్యక్తమైంది. కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ఉపయోగపడనున్న కార్పొరేషన్ అని ఈ సందర్భంగా తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ గోపాలం విద్యాసాగర్, కోశాధికారి మరియు సీనియర్ కాంగ్రెస్ దిగ్గజం అన్నే సత్యనారాయణ పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి సలహాదారుతో భేటీ:** కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ గోపాలం విద్యాసాగర్ మరియు ఉపాధ్యక్షులు అన్నే సత్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి మంచికలపూడి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విధ్వంసకర పాలన నుంచి
# ప్రజా పాలనలోకి వచ్చాం

**● ఇందిరమ్మ రాజ్యం-ఇంటింటా సౌభాగ్యం ● ప్రజాపాలనలో ఆంక్షలు లేని వాతావరణం**
**● తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ ఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలన**
**● వంద రోజుల పాలనపై రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: యావత్ తెలంగాణ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక రోజు, ఆత్మ గౌరవం పెంపొందిన రోజు అని రెవెన్యూ హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ, గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ లక్ష్యం దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శుక్రవారం నాటికి వంద రోజులు పూర్తి చేస్కున్న సంధర్భంగా వంద రోజుల పాలనపై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ కొద్ది రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటవ తేదీన వేతనాలు చెల్లించే స్థాయికి చేరుకున్నామని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వివిధ రంగాలలో ముఖ్యంగా ఆర్థికంగా సామాజికంగా విధ్వంసానికి గురైంది. ఎప్పుడైనా ఎక్కడైనా విధ్వంసం అనంతరం ఆయా వ్యవస్థలను వునర్మించుకోవడం అంత తేలికైన పని కాదు కానీ తెలంగాణను తిరిగి బాగు చేసుకోవడానికి, వునర్నిర్మించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన శక్తినంత కూడగట్టుకొని ఒక్కో అడుగు వేసుకుంటూ ఇచ్చిన వాగ్దానాలు తూచ తప్పకుండా అమలు చేస్తు విజయవంతంగా ముందుకు సాగుతోంది.

తెలంగాణ ఉద్యమకారుల తోపాటు యావత్ తెలంగాణ ప్రజానీకం సంతృప్తి చెందేలా వంద రోజుల పాలన ఉంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను శరవేగంగా అమలు చేస్తూ వంద రోజుల్లో తెలంగాణలోని ప్రతి పౌరుని హృదయాల్లో గొప్ప స్థానాన్ని ఈ ప్రభుత్వం సంపాదించుకుంది. ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 7వ తేదీన అభయ హస్తం ఆరు గ్యారంటీలకు కేబినేట్ ఆమోదించి 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితిని పది లక్షలకు పెంచి చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు 24 కోట్ల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం చేశారుఅని మంత్రి పేర్కొన్నారు.

**ఉచిత విద్యుత్తు:** గృహ విద్యుత్ కనెక్షన్ పై 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సదుపాయం గృహజ్యోతి, తెల్ల రేషను కార్డు కలిగిన 40 లక్షల మంది మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించే మహాలక్ష్మి ఎల్.పీ.జి. పథకాన్ని 80 రోజుల్లోనే అమలు చేశాం అని మంత్రి చెప్పారు. ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల సహాయం అందజేస్తుందన్నారు. ఈ పథకాన్ని మార్చి 11వ తేదీన భద్రాచలంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు.

ఈ ఏడాది ఈ పథకం కింద నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 4.5 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొత్తం ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి వివరించారు.

# కవిత అరెస్ట్ ఓ డ్రామా

**● అప్పుడు నోటీసులు- ఇప్పుడు అరెస్టులా ● గత ఎన్నికల ఫలితాలే రాష్ట్రంలో పునరావృతం ● మాజీ మంత్రి రవీంద్రనాయక్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: 10 సంవత్సరాలు బిఆర్ఎస్, కేసిఆర్ ప్రభుత్వం కేసిఆర్ కుటుంబం చేసిన అవినీతి తారస్థాయికి చేరుకున్నదని మాజీ మంత్రి రవీంద్ర నాయక్ ఆరోపించారు.మరియు అనేక కుంభకోణాలు చేస్తూ లక్షలాది కోట్ల ఆస్తులు, ప్రజాధనం, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తుంటే కళ్ళు చెవులు లేని కబోదిలా కేంద్రం వ్యవహరిస్తూ కాలయాపన చేశారని మండిపడ్డారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకులు పదే పదే కాళేశ్వరం ఏటీఎం అని చెప్ప దం, స్వయంగా ప్రధాన మంత్రి కేసిఆర్ మరియు అతని కుటుంబం లాంటి అవినీతి పరులను తాను చూడలేదని అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని, అవినీతిపై అనేకసార్లు చెప్పానని పబ్లిగ్గా సైతం మాట్లాడానని రవీంద్ర నాయక్ అన్నారు.కానీ అసెంబ్లీ ఎలక్షన్ల ముందు నోటీ సులు, ఇప్పుడేమో పార్లమెంట్ ఎన్నికలముందు అరెస్టులు అంటూ డ్రామాలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రజలు నమ్మి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి సరియైన జవాబిచ్చారన్నారు.దీనివల్ల బిజెపి కి క్రెడిబిలిటీ గానీ , బీఆర్ఎస్ కు సింపతీ కాని రాదబ్బారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే రిపీట్ అవుతాయన్నారు. బీజేపీ కి కేవలం ఓట్లు పెరుగుతాయి తప్ప, సీట్లు మాత్రం రావన్నారు. బి ఆర్ ఎస్ కు సున్న మాత్రమేనన్నారు.అది కూడా నల్లగొండ, మహబూబాద్, వరంగల్, ఖమ్మం , పెద్దపల్లి లాంటి పార్లమెంట్ స్థానాలల్లో బీజేపీ అభ్యర్థుల ఎంపిక చూస్తే డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ఎందుకంటే దేశంలో ఒకే రీతి- రివాజు, ఒకే భాషా - సంస్కృతి కలిగి ఎన్నికలలో గెలుపోటములు నిర్ణయించే బంజార సమాజ్ ఉందన్నారు.మనకు ఒకే రాజ్యాంగం,ఒకే నీతి, ఒకే చట్టం ఉన్నను దక్షిణ భారత్, గోవా మరియు మహారాష్ట్రలో ఎస్సీ, ఎస్టీ,బీసీ వీజే యంటి లిస్టులో పెట్టబడిన వ్యత్యాసాన్ని తొలిగించి బంజారాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని రవీంద్ర నాయక్ చెప్పారు.అనేక మార్లు విన్నవించుకొన్నను పెడచెవిన పెట్టిన బీజేపీ పార్టీ తెలంగాణలో గెలవడం చాలకష్టమని తెలువుతున్నట్టు రవీందర్ నాయక్ పేర్కొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు

**● పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి ● ఇది కచ్చితంగా రాజకీయ కుట్ర: హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఈనెల 16వ తేదీన శనివారం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బి ఆర్ ఎస్ పార్టీ పిలువునిచ్చింది. అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బిజెపి, కాంగ్రెస్ కలిపి కుట్ర చేసి అరెస్ట్ చేశాయని, దీనిపై రాజకీయంగా, న్యాయ పరంగా పోరాడటానికి సిద్ధమని తెలిపింది. కవిత అరెస్ట్ నేపథ్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అరెస్ట్ అప్రజాస్వామికం, అక్రమం, అనైతికం. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎందుకంటే ఒకవైవు సుప్రీంకోర్టులో కేస్ పెండింగ్లో ఉండగా శుక్రవారం రోజు కావాలనే అరెస్ట్ చేశారు. శని, ఆదివారాల్లో కోర్టుకు సెలవు ఉంటుంది గనుక రాజకీయ దురుద్దేశంతో మా మీద బురద జల్లాలని రాజకీయంగా మమ్మల్ని దెబ్బతీయాలని ఒక పథకం ప్రకారంగా కుట్రతో ఈరోజు బిజెపి మా శాసనమండలి సభ్యురాలిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎందుకంటే, కవిత అరెస్టు మీద ఇప్పటికే కేంద్ర మంత్రి సహ అనేక మంది బీజేపీ నాయకులు చాలామంది ప్రకటనలు చేశారు. ఈడీ అధికారుల లాగా కవిత ని అరెస్టు చేస్తాము అని గత సంవత్సరన్నర కాలంగా బిజెపి నాయకులు, బిజెపి కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు పలుమార్లు ప్రకటన చేసిన విషయం కూడా మనందరికీ కూడా తెలుసు. రేవు పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ వస్తుంది. ఇప్పటికే ఈసీ ప్రకటన కూడా ఇచ్చింది. రేవు మధ్యాహ్నం మూడు గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిసి కవిత ని అరెస్టు చేయడం అంటే ఇది మా బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ని డిమోరలైజ్ చేసేటటువంటి ఒక ప్రయత్నం. తద్వారా ఈ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి, కాంగ్రెస్ రాష్ట్రంలో కలిసి కుట్ర చేసాయి. అరెస్టులు గానీ వేధింవులు గానీ, కుట్రలు గానీ మాకు, బి ఆర్ ఎస్ కు కొత్త కాదు. ఇలాంటివి ఛేదించి తెలంగాణ రాష్ట్రం సాధించాం. 14 ఏళ్లు పోరాటం చేశాం. రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటాము. సుప్రీం కోర్టులో అక్రమ అరెస్ట్ మీద కేసు వేసి లీగల్ గా ఫైట్ చేస్తాంఅని హరీష్ రావు పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో చెప్పిన మాటకు విరుద్ధంగా శుక్రవారం సాయంత్రం అరెస్టు చేయడం అంటే ఇది కచ్చితంగా రాజకీయ కుట్ర అని ,19 వ తేదీ కేసు ఉంది కదా ఎందుకు అర్జెంట్ గా అరెస్ట్ చేయాలన్నారు. మహిళలను ఈడి అరెస్టు చేయెచ్చా, చేయెద్దా అనే అంశం కోర్టులో ఉంది. మమతా బెనర్జీ కుటుంబ సభ్యురాలి పైన, నలిని చిదంబరం పైన, కవిత గారి పైన ఈ అన్ని కేసులు కలిపి సుప్రీంకోర్టు విచారిస్తున్నది. ఒకవైవు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంటే, మూడు రోజుల ముందే అరెస్టు చేయడం అంటే, పార్లమెంట్ ఎన్నికల్లో మమ్మల్ని దెబ్బతీసే కుట్ర అని అర్థమవుతున్నది. ఎమర్జెన్సీ నియమించిన పరిస్థితి రాష్ట్రంలో ఉంది దౌర్జన్యంగా కవిత గారిని అరెస్టు చేశారు. గతంలో బిఆర్ఎస్ మంత్రులను ఎమ్మెల్యేలను బెదిరించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే ప్రయత్నం కూడా చేశారు. రాజకీయంగా కక్ష సాధింవు చర్యలకు పాల్పడుతున్నారు అంటూ ఆయన మండిపడ్డారు. శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్కడికక్కడ బిఆర్ఎస్ శ్రేణులు అక్రమ అరెస్టుకు నిరసనగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తుంది. అన్నారు.

# పేదరికం లేని మంగళగిరి నా కల

**● గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు ● ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కులతో పట్టాలు ● యువనేత సమక్షంలో పార్టీలోకి చేరికలు ● మంగళగిరిలో కొనసాగుతున్న వలసల పర్వం**



మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న యువనేత నారా లోకేష్ నినాదంతో నియోజకవర్గంలో వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరికి పట్టణం 16, 19, 20వ వార్డులకు చెందిన 75 కుటుంబాలు, ఆత్మకూరుకు చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారందరికీ యువనేత నారా లోకేష్ పసువు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరి పట్టణానికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి, చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితో పాటు 25 కుటుంబాలు, ఆత్మకూరు నుండి వులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్ కుమార్, వేమూరి ప్రభుదాస్ తోపాటు 30 కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్, మల్లవరవు వెంకట్, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల సైరన్ డప్పు

**● జీవన క్రియల్లో కళారూపాల భాగస్వామ్యం ● ప్రాచీన వాయిద్యమైన డప్పు కళా రూప అంతరించి పోవద్దు ● కాపాడుకోవడం కళాకారుల, ప్రజలందరి చారిత్రక బాధ్యత ● నేడు డప్పు రమేష్ సంస్మరణ సభ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మానవ పరిణామ క్రమంలో కళారూపాలు, జీవన క్రియల్లో భాగస్వామ్యం అయ్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో డప్పు అని,జానపద కళారూపాల్లో డప్పు అత్యంత ప్రాచుర్యం పొందిందని తెలంగాణ ఉద్యమ జేఏసీ నేత సిహెచ్. రమణాచారి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాదరణ పొందిన కళారూపం డప్పు ప్రదర్శన అన్నారు.సాయుధ రైతాంగ పోరాట కాలంలో, విప్లవోద్యమంతో విడదీయరాని బంధం పెనవేసుకుంది డప్పు అని,పీడిత ప్రజల ప్రచారాయుధంగా పని చేసింది డప్పు అన్నారు .సామాజిక ఉద్యమాల పట్టుగొమ్మ డప్పు.

అణగారిన వర్గాల సహచరి డప్పు. అణచివేతను బ్రద్దలు చేసిన శబ్దం డప్పు.ఇంటి పేరు డప్పుగా మారిన కళాకారులు డప్పు రమేష్ (జె ఎన్ ఎమ్),డప్పు ప్రభాకర్ (పీకేఎం), డప్పు కరుణాకర్(వి.ర.స) ఇలా డప్పుకు గుర్తింపు తెచ్చిన వారందరో.ఇప్పుడు అందె భాస్కర్ ద్వారా (ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత) అంతరించిపోతున్న కళారూపానికి గుర్తింవుఅవకాశం దొరికింది. నిజానికి ప్రజా కళల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన కళారూపం డప్పు.చాటింవు డప్పు.పెళ్లి డప్పు. చావు డబ్బు.గ్రామదేవతల పండుగలో డప్పు.ప్రజా జీవనంలో మమేకమైన డప్పు చావులో, పెళ్ళిలో కనిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉండే కళా వాయిద్యం డప్పు. ఉన్నోడు, లేనోడు తేడా లేకుండా అందరూ వాయించడానికి ఇష్టపడే వాయిద్యమే ఈ డప్పుఅని ఆయన పేర్కొన్నారు. అందరూ ఇష్టపడే, జనాలను ఉర్రూతలూగించే కళాబృందాలు కనుమరువు కావడం, ఆదరణ లేకపోవడం, ప్రత్యామ్నాయ రూపాలు అందుబాటులోకి రావడం వల్లనే అని రమణాచారి చెప్పారు.

ప్రజలందరూ ఇష్టపడే ఇలాంటి కళాకారుల బృందం భవిష్యత్ తరాలకు ఒక చరిత్ర మిగిలిపోయే అవకాశం ఉందని ,ఎన్నో విధాలుగా ప్రాచుర్యం పొందిన, ప్రధానంగా దళిత కళాకారులకు ఉపాధిని, గుర్తింవును తెచ్చింది డప్పు అని,జంతు చర్మంతో చేసిన డప్పు ఇప్పుడు ఉనికిలో లేదన్నారు. ప్లాస్టిక్ డప్పులు వచ్చాయని, కీబోర్డ్ వచ్చాక దాదావు డప్పు వాయిద్యం అదృశ్యమైపోతుందని చెప్పవచ్చన్నారు.

**విజయవాడ నగర పాలక సంస్థ**

'E' Procurement Notice No.57/VMC/CDB/2023-24, Dt.15-03-2024

GGMP, Roads, Drains, Steps, Patches, RCC.Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, New Ramp,UGD, Wall, Culverts, Slabs, Toilets, Bharat Ratna Dr. BR. Ambedkar Statue of Social justice at Swarajya Maidanam entire premises works (Total 156 works)-Est. Amount 10009.24 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER



## ఈసారి ఎన్నికలు మరీ

# కాస్ట్‌లీ గురూ

## నోటిఫికేషన్ ముందే భారీగా తాయిలాలు

## గిఫ్ట్ కొట్టు- ప్రలోభ పెట్టు -ఓటు పట్టు

**ఎన్నికలు కాస్ట్‌లీ అయ్యాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్స్ అనే తేడా లేకుండా అన్నీ ఖరీదైపోయాయి. ఎన్నికలంటేనే డబ్బులు పంచుడు, దావతులిచ్చుడు, ఓట్లు కొనుడు.. అన్నట్లు అయిపోయింది. డబ్బులు పంచడం ఏ స్థాయికి చేరిందంటే.. మాకు నోట్లు అందలేదంటూ కొంతమంది బహిరంగంగా రోడ్లపైకి వచ్చి మరీ అందోళనకు దిగే వరకు వెళ్లింది. "మాకెందుకు ఇవ్వరు?" అని సగటు ఓటరే నిలదీసిన వార్తలు చూస్తూనే ఉన్నాం. సామాన్యులు కనీసం ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితులు వచ్చేశాయి వచ్చే ఎన్నికల్లో అయ్యే ఖర్చుపై లీడర్లలో ఇప్పటి నుంచే ఆందోళన మొదలైంది. కాస్ట్‌లీ ఎన్నికలపై సోషల్ మీడియాలో సైతం పోస్టులు, మీమ్స్‌తో సెటైర్స్ వేస్తూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. స్కంద అనే సినిమాలో ఓ డైలాగ్ ఉంది.. "రాజకీయాల్లో పదవి కావాలంటే ఇయ్యాలా.. పోయ్యాలా, తొయ్యాల.. అడ్డొస్తే ఏసెయ్యాలే ".. అంటే ఓటర్లకు డబ్బు పంచాలి, మందు పొయ్యాలి, జైళ్లకు పంపాలి, అవసరం అయితే హత్యలు చేయాలి అని అర్థం. సినిమాల్లో చూపించనట్టుగా, చెప్పినట్టుగా రాజకీయాలు లేవని పైన మనం చర్చించిన ఓటరు దేవుళ్ల తీర్పులు చెబుతున్నాయి. కేవలం రాష్ట్రాల్లోనే కాదు జాతీయస్థాయిలో ఢిల్లీ పీఠంపై ఎవరుండాలి అనేదానిపైనా ప్రజలు ఆలోచించి మరీ ఓటేస్తున్నారు**

**ఎన్నికల్లో పోటీకి దిగాలంటే కనీసం పాతిక కోట్లు ఉండాల్సిందే అనే పరిస్థితి వచ్చేసింది. డబ్బుంటేనే ఎన్నికలు.. నిధులున్నోడే అభ్యర్థి అనేది నేటి రాజకీయం. ఎన్నికలంటే సవాలక్ష ఖర్చులుంటాయి. ప్రచారం, సభలు, మద్యం, బిర్యానీ, కార్యకర్తల రోజువారీ ఖర్చు, ప్రచారానికి వచ్చే జనానికి బేటాలు.. ఇలా ఒకటేమిటి చెప్పుకుంటూ పోతే చాలా పోతాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నేతల ఖర్చులు వీటికి అదనం. కులసంఘాలకూ తృణమో పణమో ముట్టజెప్పక తప్పదు. ఇక తిరగటానికి వాహనాలు, వాటికయ్యే పెట్రోల్ కూడా లెక్కేస్తే తడిసిమోపెడవుతోంది. మొత్తం మీద ఎన్నికలంటేనే పెద్ద జాతర. కాబట్టి నిధుల వరద పారాల్సిందే అంటున్నారు నేతలు. తెలుగు రాష్ట్రాల్లో ఏ నియోజకవర్గంలో బరిలోకి దిగాలన్నా.. కనీసం పాతిక కోట్లు చేతిలో పట్టుకోవాల్సిందే. అప్పటికి ఇంకా పొదుపుగా ఖర్చుపెట్టినట్టే అనే అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక ఓ నియోజకవర్గంలో అన్ని పార్టీల అభ్యర్థులు చేసే ఖర్చు మొత్తం లెక్క చూస్తే.. కచ్చితంగా రూ.100 కోట్లు దాటుతుంది. సామాన్యులు కనీసం ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితులు వచ్చేశాయి.**

**విధానాలు, నినాదాలతో తలపడాల్సిన బ్యాలెట్ యుద్ధంలో నిజంగానే ఉచిత తాయిలాలు, డబ్బు సంచులు గెలుపోటములను తారుమారు చేస్తాయా? పార్టీల నుంచి ఓటరు మహాశయులు కోరుకుంటున్నది ఉచిత పథకాలు.. ఓటుకు నోటు మాత్రమేనా?.. ఈ విషయంలో గతం ఏం చెబుతోంది.. వర్తమానంలో ఏం జరుగుతోంది? ప్రజలు ఓటేసే ముందు ఏ అంశాలకు ప్రభావితం అవుతారు? డబ్బు, మద్యం పంచకుండా ఎన్నికలకు వెళదాం.. దమ్ముంటే దేవుడి ముందు ప్రమాణం చేద్దాం రండి.. అంటూ సవాళ్లు వినిపిస్తున్నాయి. మరో వైపు ఒకరు నియోజకవర్గంలో రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారట.. మరో సీటు రూ.50 కోట్లకు భేరం పెట్టారన్న ఆరోణలు వినిపిస్తున్నాయి. మరి విధానాలు, నినాదాలతో తలపడాల్సిన బ్యాలెట్ యుద్ధంలో నిజంగానే ఉచిత తాయిలాలు, డబ్బు సంచులు గెలుపోటములను తారుమారు చేస్తాయా? పార్టీల నుంచి ఓటరు మహాశయులు కోరుకుంటున్నది ఉచిత పథకాలు.. ఓటుకు నోటు మాత్రమేనా?.. ఈ విషయంలో గతం ఏం చెబుతోంది.. వర్తమానంలో ఏం జరుగుతోంది? ప్రజలు ఓటేసే ముందు ఏ అంశాలకు ప్రభావితం అవుతారు?**



ఏపీలో కొద్ది రోజులుగా అన్ని నియోజకవర్గాలకు కానుకలతో నిండిన లారీలు వెళ్తున్నాయి. అన్ లోడ్ చేసి వస్తున్నాయి. వాటితో పాటు కవర్లలో డబ్బులు పెట్టి పంపిణీ చేస్తున్నాయి. అంతా బహిరంగంగానే జరుగుతోంది. అయితే ఎన్నికల కోడ్ అనేది లేదు కాబట్టి .. ఇంకా అధికార వర్గం చూసీచూడనట్లుగానే ఉంటోంది. నిజానికి ఇలా తాయిలాలు పంచడం చట్ట విరుద్ధమే . విపక్షాలు ఫిర్యాదులు కూడా చేస్తున్నాయి. అయినా పెద్దగా స్పందన ఉండటం లేదు. తాయిలాల పంపిణీ కార్యక్రమం యథేచ్ఛగా జరిగిపోతోంది. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఉద్యోగుల వరకే వెళ్లింది. వీరిలో ఒక్కొక్కరికి కానుకలు, డబ్బులు కలిపి పది వేల వరకూ ప్రయోజనం లభిస్తోంది.

### వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు

ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నేతలు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మహిళల మీద ఎక్కువ దృష్టి పెట్టారు. ముందుగా మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటేనే గట్టెక్కుతానని ఎక్కువ మంది నేతలు నమ్ముతున్నారు. ఇటీవల చేయూత, ఆసరా పథకాల పేరుతో సభలు నిర్వహిస్తున్నారు. మండలాల వారీగా రెండు మూడు సభలను పెట్టి డ్వాక్రా సంఘాలను ఆహ్వానిస్తున్నారు. వచ్చిన మహిళలు అందరికీ కానుకలు ఇచ్చేస్తున్నారు. ఈ కానుకల విషయంలో ఒక్కొక్కళ్లది ఒక్కో స్టైల్. ఎక్కువగా వాలంటర్లను మచ్చిక చేసుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులతో మీటింగ్ పెట్టి.. మీటింగ్ అయ్యాక ఒక్కో వాలంటీర్‌కు ఐదువేల రూపాయల చొప్పున స్వీట్ బాక్సులో పెట్టి ఇస్తున్నారు. ప్రతి వాలంటీర్ తన పరిధిలోని 50 కుటుంబాల ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయించాలని, అండగా నిలవాలని కోరుతున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళా ఓటరుకు చీర చేరాలన్న టార్గెట్‌తో కొంత మంది ఇంచార్జులు కానుకలు పంపిణీ చేశారు.

### విందులు వినోదాలు కూడా !

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో అసమ్మతి, తిరుగుబాటుదారులు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఆర్కే రోజాను ఉక్కిరి, బిక్కిరి చేస్తున్నారు. ఈ విషయమై ఐదు మండలాల నుంచి అసంతృప్తితో ఉన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ సిపి అధిష్టాన వర్గానికి కూడా ఫిర్యాదులు చేశారు. తన అనుకూల వర్గాన్ని దగ్గర ఉంచుకున్న మంత్రి ఆర్కే రోజా.. సిద్ధం సభల ద్వారా ప్రతి మండలంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఓటర్లకు తాయిలాలు పంచుతున్నారు. పుత్తూరు మండలం సిరుగురాజుపాలెం పంచాయతీలోని మామిడి తోటలో విందు ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయతీ నుంచి 150 మందికి తక్కువ కాకుండా పిలిపించి విందు ఇచ్చారు. అంతేకాకుండా పంచ, చొక్కా, టవళు పంపిణీ చేశారు. అంతకుముందు నగరిలో మహిళా టీచర్లు, అంగన్వాడి వర్కర్లకు, మెప్మా సిబ్బందికి చీరలు స్వీట్లు అందించారు. విందు కూడా ఏర్పాటు చేసి మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు చంద్రగిరి నియోజకవర్గంలో పంపకాల కార్యక్రమం ప్రారంభమైంది. రానున్న ఉగాది కోసం చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి అయిన, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేరుతో డైరీలు ముద్రించారు. వాటితోపాటు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాద్ అని కూడా పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ రాకముందే పంపిణీ చేయడానికి ఫ్యాన్లు కూడా సిద్ధం చేసినట్లు సమాచారం.


### అసలు ఎన్నికల్లో ఖర్చు ఎలా ఉంటుందో ?

అయితే ఎన్నికల ఏడాదిలో జనాకర్షణ పథకాలు, జనాల ఆంక్షాలను నెరవేర్చేందుకు పడే తాపత్రయం అధికార పార్టీల్లో ఎక్కువగా ఉంటుంది. కానీ ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని విస్మరించి తాము చేయాలనుకుంది చేస్తారు. మరీ 80-90ల చరిత్రకు పోకుండా గడిచిన రెండు దశాబ్దాల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులు చర్చిస్తే ఓటర్లు ఎంత తెలివైనవారో అర్థమవుతుంది. వాస్తవానికి డబ్బు ప్రభావం ఎంత ఉంది అనే దానికంటే.. డబ్బుతోనే గెలుస్తామన్న అభిప్రాయానికి నాయకులు రావడం వల్లే వచ్చిన సమస్య కావొచ్చు ఇది. నిజంగానే ఎన్నికల ఏడాదిలో ముఖ్యంగా చివరి ఆరు నెలల ముందు పాలకులు తీసుకునే నిర్ణయాలు, ప్రకటించే పథకాలు, అభ్యర్థులు పంచే డబ్బు గెలిపిస్తుందా.. అంటే ఇందుకు భిన్నమైన ప్రజాతీర్పులే అధికంగా కళ్లముందున్నాయి. గతంలో సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సెల్‌ఫోన్లు, పాస్టర్లకు గిఫ్టులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మీడియా ప్రతినిధులను కూడా ఆకట్టుకునేందుకు ఫ్యాంట్, షర్ట్, చీర పంపిణీ చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమకు సహకరించాలని మీడియా వారిని కోరుతూ ఏవైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరటం విశేషం.

### ఇతరులు కానుకల పంపిణీకి అడ్డం

వైసీపీ నేతల కానుకల పంపిణీకి ఇబ్బందులు లేవు కానీ ఇతరులు పంపిణీ చేయాలని చూస్తే మాత్రం పోలీసులు వచ్చేస్తున్నారు. పుంగనూరు భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆ గత నెలలో గోడ గడియారాలు తెప్పిస్తుంటే, మొత్తం స్వాధీనం చేసుకున్నారు. అధికారపక్షంలోని వారికి ఒకరు రూల్.. నాకు మాత్రమే మరో నిబంధన ఉంటుందని రామచంద్ర యాదవ్ ప్రశ్నించారు. పుంగనూరులో పెద్దిరెడ్డి రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు. అధికారులు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సబబు కాదని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఏది ఏమైతేనేం.. ఎన్నికల కోడ్ రాకముందే తాయిలాలు పంచడానికి నాయకులు తాపత్రయపడుతున్నారు.





కోడ్ రాక ముందే ఇలా కానుకలు పంపిణీ చేస్తూంటే.. ఇక కోడ్ వస్తే ఎలా ఉంటుందో పరిస్థితి అంచనా వేయలేమన్న వాదన వినిపిస్తోంది. వాస్తవానికి దక్షిణాదిలో ఎన్నికల ఖర్చు ఎక్కువ. ప్రతీ ఎన్నికకు ఓ కొత్త రికార్డు తయారవుతోంది. ఈ సారి కూడా అలాగే జరిగే అవకాశం ఉంది. ఎన్ని వేల కోట్లు పార్టీలు ఖర్చు చేస్తాయో మరి ! ఎవరిని గెలిపించాలి%ొా% ఎవరు అధికారంలో ఉంటే రాష్ట్రానికి, దేశానికి మంచి జరుగుతుందన్నది ప్రజలు ఆలోచిస్తున్నారు. అందుకే తీర్పులు నాయకులు కోరుకున్నట్టుగా కాకుండా.. ప్రజలు కోరుకుంటున్నట్టు ఉంటున్నాయి. చూసేవారి కోణంలోనే మార్పు ఉంది.. నాయకుల ఆలోచనల్లో తేడా ఉంది.. కానీ ప్రజలు ఎప్పుడూ విజ్ఞతతోనే ఓటేస్తున్నారన్నది గత కొన్ని దశాబ్ధాలుగా ఓటర్ల తీర్పుతో తేలన నిర్వివాద అంశం.



### కుక్కర్లు, చీరలు.. గిఫ్టులే గిఫ్టులు!

గిఫ్ట్ కొట్టు-ఓటు పట్టు. ప్రలోభ పెట్టు- పార్టీవైపు మార్చు. ఇదీ ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో లేటెస్ట్ ట్రెండ్. సాధారణంగా పోలింగ్‌కు ముందు రెక్కలు విచ్చుకునే ప్రలోభాల కోయిలలు ఏపీలో ముందే కూస్తున్నాయి. విందులు చేస్తున్నాయి. ఓటరైనా సరే%ొా% కాస్త ఉపయోగపడతాడనుకున్నా సరే%ొా% వచ్చి వాలిపోతున్నారు. ఇవ్వాలనుకున్నది ఇచ్చేసెయ్%ొా% కోరుకున్నది కొట్టేసెయ్ అన్నట్టుగా చెలరేగిపోతున్నారు. ప్రలోభాల పర్వంలో కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారు ఏపీ పొలిటికల్ లీడర్స్. ఇన్నాళ్ళు పోలింగ్‌కు రెండు రోజుల ముందో, లేదా ఇంకాస్త అతి జాగ్రత్త ఉన్న లీడరైతే ఓ వారం రోజుల ముందో ఈ సినిమా మొదలుపెట్టేవారు. కోరుకున్నోడికి క్వార్టర్ మందు బాటిల్, ఓ బిర్యానీ పొట్లం. లేదంటే ఒకటో రెండో పచ్చ నోట్లు చేతిలో పెట్టి ఒట్టేయించుకోవడం కామన్. కానీ%ొా% ఈసారి చిత్రం వేరేలా ఉంది. వైసీపీ, టీడీపీలకు ఈ ఎలక్షన్స్ డూ ఆర్ డై అన్నట్టుగా మారిపోయాయి. అందుకే చాలామంది నేతలు ముందు చూపుతో ఉన్నారు. పోలింగ్‌కు ముందు మొదలయ్యే ప్రలోభాల పర్వాన్ని అసలు నోటిఫికేషన్ కూడా రాకముందే మొదలుపెట్టేశారు. ఇలాంటి వాళ్ళ ఫోకస్ అంతా ఇప్పుడు ఎక్కువగా మహిళల మీదే ఉందట. మగోళ్ళకి మందు బాటిల్ ఇస్తే ఇప్పుడే తాగేసి మర్చిపోతారు గనుక మహిళలకు ప్రతిరోజూ కంటికి కనిపిస్తూ ఉండేలా ప్రెషర్ కుక్కర్స్, చీరల పంపిణీతో ఉండమ్మా బొట్టు పెడతా అంటున్నారు.






## ఎన్నికల షెడ్యూల్‌కు రంగం సిద్ధం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:దేశ వ్యాప్తంగా పార్లమెంట్..ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఎన్నికల సంఘంలో కొత్తగా నియమితులైన ఇద్దరు కమిషనర్లు బాధ్యతలు స్వీకరించారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల సంసిద్ధత పైన కీలక సమీక్ష చేస్తున్నారు. రేవు (శనివారం) మధ్నాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముహూర్తంగా ఖరారైంది. ఏపీలో తొలి విడతలోనే పోలింగ్ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, ఏపీలో రాజకీయం మరింత వేడెక్కనుంది.రేవు షెడ్యూల్ రేవు(శనివారం) మధ్నాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించనుంది. లోక్సభతో పాటు ఏపీ, ఒడిషా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ ఖరారు కానుంది. ఇదే సమయంలో జమ్ము కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఇప్పటికే ఎన్నికల నిర్వహణ కసరత్తు ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మోహరింపు, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా పిఠాపురం బరిలో వర్మ – పవన్ వాట్ నెక్ట్స..!?హోరా హోరీ పోరు ఈ సారి ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరిగే అవకాశం ఉంది. ఏపీలో తొలి విడతలో జరిగే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. 2019 లో మార్చి 10న షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 18న నోటిఫికేషన్ జారీ అయింది. ఏప్రిల్ 11న పోలింగ్ జరగ్గా, మే 23న ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ సారి మార్చి 16న షెడ్యూల్ వస్తుండటంతో ఏపీలో ఏప్రిల్ 20–25 మధ్య పోలింగ్ ఉంటుందని ఢిల్లీ వర్గాల సమాచారం. ఏపీలో తొలి విడతలోనే 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని భావిస్తున్నారు.

ప్రతిష్ఠాత్మక ఎన్నికలు తొలి విడతలో ఏపీతో పాటుగా తెలంగాణలోనూ ఎన్నికలు జరగటం ఖాయంగా కనిపిస్తోంది.

# పంజాగుట్ట ఠాణాలో సంచలనం

- నమ్మకంగా నయవంచన
- మోసకారి, చీటర్ సంధ్య శ్రీధర్ రావు
- అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్
- నయీంతో సన్నిహిత సంబంధాలు
- అనేక క్రిమినల్ కేసులు, రౌడీషీట్ సైతం నమోదు
- 98 ఇన్‌కమ్ టాక్స్ కేసులు, 50కి పైగా ఇతర కేసులు
- శ్రీధర్ రావు బారి నుంచి బలహీన వర్గాల వారిని , జర్నలిస్టులను, ప్రజలను కాపాడండి
- అక్రమ సంపాదన, అవినీతి డబ్బుతో ఆగడాలు
- పోలీసులను సైతం తప్పుదోవ పట్టిస్తున్న వైనం
- బిఆర్ఎస్‌కు ఎన్నికల బాండ్లు
- పంజాగుట్ట సర్కిల్‌లో అందిన ఫిర్యాదు
- విచారణ జరిపి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరిన సాంబశివరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సంధ్య కన్వెన్షన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సర్నాల శ్రీధర్ రావు అసాంఘిక , మోసపు చర్యలకు పాల్పడుతున్నారని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని టీవీ5 వైస్ ప్రెసిడెంట్ సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెస్ట్ జోన్ పరిధిలోని పంజాగుట్ట సర్కిల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాము ప్రస్తావించిన పలు అంశాలపై విచారణ జరిపి సంధ్య శ్రీధర్ రావు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన శ్రీధర్ రావు పై పలు సంచలన ఆరోపణ అస్త్రాలను సంధించారు. సర్నాల శ్రీధర్ రావు అనే వ్యక్తి 2007 వరకు ఎవరికీ తెలియదని, కానీ ఇప్పుడు అనేక మోసపూరిత చర్యల వలన, నయిం డబ్బులతో గోవా నుంచి గుట్కా సరఫరా ద్వారాను, నిషేధిత డ్రగ్స్ సమకూర్చుతూ వాటి ద్వారా వచ్చిన కోట్లాది రూపాయలను రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టారని పేర్కొన్నారు. అతి దుర్మార్గంగా 717 మందిని మోసం చేశారని పేర్కొన్నారు. నయవంచనతో హైదరాబాదులో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారని, ముఖ్యంగా నయీ తో అంట కాగి వందల కోట్ల రూపాయలు సంపాదించడం జరిగిందని అన్నారు.నయీంతో అంట కాగి వందల కోట్లు సంపాదించిన పోలీసు మద్దిపాటి శ్రీనివాసరావు వీరి ప్రధాన భాగస్వామి అని ఫిర్యాదులో సాంబశివరావు పేర్కొన్నారు. 2007లో ఈ విధంగా ఉచితంగా వచ్చిన వందల కోట్ల రూపాయలు వేల కోట్లుగా మారాయని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ కు చెందిన ప్రముఖ వ్యక్తితో ఉన్న పరిచయాన్ని అడ్డం పెట్టుకొని పెద్ద పారిశ్రామికవేత్తలను, వ్యాపారస్తులను, నీతి నిజాయితీగా వ్యాపారం చేసుకునే రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ తో బెదిరించడం, డబ్బు దండుకోవడం శ్రీధర్ రావుకు నిత్య కృత్యంగా మారిందని పేర్కొన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలను ,ఎంపీలను ప్రలోభపరిచి, డబ్బు ఆశ చూపి శ్రీధర్ రావు అక్రమంగా ఎన్నో మున్సిపల్ శాఖ ద్వారా పర్మిషన్లు తెచ్చుకొని, ప్రభుత్వ భూమిని ఆక్రమించి భవంతులు నిర్మించారని చెప్పారు. అదేవిధంగా అక్రమంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తెచ్చుకొని తర్వాత కూడా ఎన్నో మార్పులు, చేర్పులు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకుండా బి.ఆర్.ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్లు 13 కోట్ల రూపాయలతో సమకూర్చిన విషయాన్ని శ్రీధర్ రావు గుర్తు చేశారు .దీనిపై తగిన విచారణ చేస్తే నిజాలు బయటపడే అవకాశం ఉందని అన్నారు. ఈనెల 13వ తేదీన తన మీద మరియు ఇతరుల మీద కూడా ఇలాంటి అసత్య ఆరోపణలతో కేసు పెట్టమని చెబుతున్నాడన్నారు. అంతేకాకుండా శ్రీధర్ రావు ఒక ప్రధాన పత్రిక యాజమాన్యంతో కలిసి తన మీద, తమ ఛానల్ పేరుతో అబద్ధపు వార్తలు రాయిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రపంచంలో సంధ్య శ్రీధర్ ర్ రావు లాంటి మోసగాళ్ళను ,నయవంచకులను చూసి ఉండరని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఒక ఇల్లు అమ్మి డబ్బు దోచుకున్నాడని, ఇలా ఒకే ప్రాపర్టీని ఇద్దరు, ముగ్గురికి అమ్మడం, వీలైనంతగా మోసం చేయడం వీరికి పరిపాటి అని ఆరోపించారు. తనకు ఎటువంటి సంబంధం లేని కేసులో ఇరికించి తనకు రావాల్సిన డబ్బు, ఇతర సదుపాయాలు ఎగ్గొట్టడానికి శ్రీధర్ రావు ప్లాన్ చేస్తున్నాడని ఆరోపించారు. హెచ్పిసిఎల్ పెట్రోల్ బంక్ ను కూడా లేనిపోని ఆరోపణలతో మూసి వేయాలనుకున్న ప్రయత్నం విఫలం కావడంతో ఒక సైకో లాగా ప్రవర్తిస్తున్నాడని పేర్కొన్నారు. సంధ్యా శ్రీధర్ రావు నిర్మించిన అన్ని బిల్డింగ్స్ అవకతవకలతో ఉన్నవేనని, మెడికవర్ హాస్పిటల్ రెండువైపులా వెనుక రోడ్డును ఆక్రమించారని చెప్పారు. రాయదుర్గంలో సిరి బిల్డింగ్ ను 24 ఫీట్లు ఆక్రమించి నిర్మించారని అన్నారు. గచ్చిబౌలిలో పేదలకు చెందిన ఎఫ్. సి. ఐ లేఔట్ లో లబ్ధిదారులను బెదిరించి బలహీన వర్గాలకు చెందిన ప్లాట్లను చౌకగా కొట్టేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడ ప్రభుత్వ రోడ్ల ,పార్కులు ఆక్రమించి వ్యాపారానికి వాడుకుంటున్నారని వివరించారు. ఇవన్నీ తాము అన్ని వార్తా సాధనాలలో లాగానే ప్రసారం చేశామని అన్నారు. తనను వ్యక్తిగతంగా దాదాపు 20 కోట్ల రూపాయలకు మోసం చేశాడని, దీనికి ప్రత్యక్ష సాక్షిగా చార్టెడ్ అకౌంటెంట్ శరత్ ఉన్నారని అన్నారు. తనను, ఇతరులను మోసం చేసిన పిదప తామంతా గట్టిగా నిలదీయడంతో తన మీద వ్యక్తిగత కక్ష పెట్టుకొని వివిధ మాధ్యమాల్లో అసత్య వార్తలు ప్రసారం చేయిస్తూ, అనవసర ఆరోపణలతో పోలీసువారిని తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. తనపై వ్యక్తిగతంగా కేసులు పెడుతూ ఇబ్బంది లకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. సంధ్య శ్రీధర్ రావు చేస్తున్న మోసాల గురించి ,అక్రమ సంపాదన ,అవినీతి సంపదకు సంబంధించిన వివరాలను సాంబశివరావు పోలీసుల దృష్టికి తెచ్చారు.ముఖ్యంగా నిషేధిత నయీం డబ్బుతో వీరు ఎదిగారని తెలిసిన తర్వాతనే చాలామంది పలు సివిల్, క్రిమినల్ కేసులు పెట్టారని అన్నారు. ఇదంతా తెలిసిన తర్వాత వారికి తామంతా దూరం జరగడం , ఫలితంగా శ్రీధర్ రావుకు కోపం తెప్పించిందని అన్నారు. ఒక సంఘటనలో అనైతిక సంబంధం పెట్టుకున్న నేపథ్యంలో రేప్ కూడా చేయడం జరిగిందని అన్నారు. వారిపై ఇప్పటివరకు 98 ఇన్కమ్ టాక్స్ కేసులు, సుమారు 50 వరకు క్రిమినల్ కేసులు తెలంగాణ రాష్ట్రంలో నమోదు కావడం జరిగిందని ఫిర్యాదులో వివరించారు. ఎన్నో రాష్ట్రాలలో అనేక కేసులు నమోదు అయ్యాయి అంటే, శ్రీధర్ రావు ఎంత క్రిమినలో అర్థమవుతుందని అన్నారు. చీటర్ ను ,మోసగాడిని అన్ని కేసులలో విచారించి తగు చర్యలు తీసుకొని ప్రజలను, ముఖ్యంగా జర్నలిస్టులను, బలహీన వర్గాల వారిని రక్షించవలసిందిగా సాంబశివరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ మీద తప్పుడు సమాచారాన్ని ఇచ్చి పోలీసు వ్యవస్థను తప్పుదోవ పట్టించినందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గచ్చిబౌలి సైబరాబాద్ జోన్ లో నమోదైన రౌడీషీట్ అంశాన్ని ప్రస్తావించారు. ప్రాధాన్యత ప్రాతిపదికన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ జరిపి సంధ్య శ్రీధర్ రావు పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని సాంబశివరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన సంధ్య శ్రీధర్ రావుకు చెందిన క్రిమినల్ కేసుల వివరాలను, రౌడీ షీట్ ప్రతిని, వివిధ ప్రసార మాధ్యమాలలో వచ్చిన క్లిప్పింగ్ లను సైతం పోలీసులకు అందజేశారు.

**బి. ఆర్. ఎస్ కు బాండ్లు**

2021 అక్టోబర్ లో శ్రీధర్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీకి 13 కోట్ల రూపాయలను బాండ్ల రూపంలో ఇవ్వడం జరిగింది. సంధ్యా కన్స్ట్రక్షన్ మరియు ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒకే తేదీన అంటే 2021 అక్టోబర్ 8వ తేదీన కోటి రూపాయలు చొప్పున 13 బాండ్లను ఇవ్వడం జరిగింది.

**ఎఫ్ .ఐ .ఆర్ లు**

కాగా శ్రీధర్ రావు పై వివిధ పోలీస్ స్టేషన్ లో పలు ఎఫ్. ఐ .ఆర్ లు కూడా నమోదయ్యాయి. ప్రత్యేకించి మాదాపూర్, రాయదుర్గం ,గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్, కూకట్ పల్లి, న్యూఢిల్లీ, సిసిఎస్ హైదరాబాద్, సనత్ నగర్, మియాపూర్ నార్సింగి వంటి పోలీస్ స్టేషన్లలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్. ఐ. ఆర్. లు నమోదు కావడం విశేషం.

**చీటింగ్ కేసులు :** అనేక పోలీస్ స్టేషన్ లలో శ్రీధర్ రావు పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల లో భాగంగా 427, 447, 506, 406, 341 ,506 ,109, 448, 380, 34 ,323, 342, 420, 49 ,471, 4 68 వంటి కేసులు కూడా నమోదు కావడం విశేషం. దీనికి సంబంధించి కూడా ఇప్పటికీ వివిధ కోర్టులలో కేసులు అన్నీ పెండింగ్ లోనే కొనసాగుతున్నాయి.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్






- కొరడా ఝుళిపించిన ఈడి
- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు
- ఢిల్లీలో సైతం కొనసాగనున్న విచారణ
- విస్తృత తనిఖీలు, భారీ భద్రత
- బీఆర్ఎస్ ఆందోళనలు,ఉద్రిక్తత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత నివాసంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులకు దిగారు. విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం అరెస్టు చేశారు.లోక్సభ ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో సంభవించిన ఈ పరిణామం బీఆర్ఎస్ ను కలవరపాటు కు గురిచేసింది. ఈ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి గులాబీ పార్టీ పావులు కదుపుతున్న ఈ పరిస్థితుల్లో, సాక్షాత్తూ బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కుమార్తెపై ఈడీ కొరడా ఝుళిపించడం చర్చనీయాంశమౌతోంది.కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ఇదే కేసులో రెండు మూడుసార్లు ఈడీ విచారణను ఎదుర్కొన్నారు కూడా. ఆ తరువాత కూడా ఆమెకు నోటీసులు అందాయి. విచారణకు హాజరు కావాల్సి ఉంటుందంటూ నోటీసులు అందాయి.ఈ కేసును దర్యాప్తు చేస్తోన్న సీబీఐ అధికారులు సైతం కవితకు సమన్లను జారీ చేశారు. గతంలోనే ఆమె విచారణకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. అలా జరగలేదు. ఆ తరువాత కవిత పేరును ఛార్జిషీట్లో పొందుపరిచినట్లు వార్తలు సైతం వెల్లువెత్తాయి గతంలో. తాజాగా హైదరాబాద్లో కవిత నివాసంపై ఈడీ అధికారులు దాడులకు దిగడం అటు రాజకీయంగా కూడా చర్చనీయాంశమౌతోంది.

**కవిత అరెస్ట్ :** కాగా సుమారు అయిదు గంటలకు పైగా సాగిన సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారు. తొలుత ఆమెకు అరెస్టు నోటీసులను అందజేశారు. ఆ వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవిత అరెస్ట్ విషయాన్ని ఈడీ ఉన్నతాధికారులు ధృవీకరించినట్లు సమాచారం.

**ఢిల్లీకి తరలింపు :** కవితను అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు ఆమెను ఢిల్లీకి తరలించనున్నారు. అక్కడి ప్రధాన కార్యాలయంలో విచారణ కొనసాగిస్తారని చెబుతున్నారు. ఢిల్లీకి తరలించి మరింత సమాచారాన్ని సేకరించాలనే ఉద్దేశంతోనే ఈడీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది.

**ఇంటి వద్ద ఆందోళనలు :** ఈడీ అధికారులు సోదాలకు న దిగినట్లు సమాచారం అందిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కవిత నివాసానికి చేరుకున్నారు. ఈడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసనలకు దిగారు. ఆమె ఇంటి వద్దే బైఠాయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినదించారు. ఈ ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆమె ఇంటి వద్ద భారీగా బందోబస్తును మోహరింపజేశారు.

**ట్రాన్సిట్ వారెంట్ ఉందా :** ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను కేటీఆర్ ప్రశ్నించారు.

అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు మాట ఇచ్చిన తర్వాత ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారన్న కేటీఆర్.

సుప్రీంకోర్టు లో చెప్పిన మాటను తప్పుతున్న మీ అధికారులు కోర్టు ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

కావాలని శుక్రవారం వచ్చారన్న కేటీఆర్ అధికారుల తీరుపై మండిపడ్డారు.

సోదాలు ముగిసిన తర్వాత కూడా ఇంట్లోకి రావద్దు అంటూ హుకుం జారీ చేస్తున్న ఐడి అధికారుల పైన మండిపడ్డరు.

మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచేందుకు అవకాశం లేదంటూనే... అరెస్టు అని చెప్పడం పైన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- పేదలందరికీ నాణ్యమైన విద్యనందించాలి
- పాఠశాలల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి
- టెట్ నిర్వహించడం హర్షణీయం
- మెగా డీయస్సీ అంటే 11 వేలు కాదు.. 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రభుత్వ విద్యను పటిష్టం చేసి..బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని, అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వం గమనించాలని సూచించారు. శుక్రవారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెట్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఇది నిరుద్యోగుల పోరాట విజయం. దీనివలన టీచర్ పోస్టులకు లక్షలాదిమంది బీఈడీ, డీఈడీ అభ్యర్థుల అర్హత లభిస్తుందని అన్నారు. నిరుద్యోగుల పోరాటానికి ప్రభుత్వం స్పందించడం మంచి పరిణామం అన్నారు. టీచర్ పోస్టుల సంఖ్య 25 వేలకు పెంచాలి. టెట్ వేసినట్లే – టీచర్ పోస్టుల సంఖ్య పెంచాలన్నారు. టీచర్ పోస్టుల సంఖ్య పెంచాలని కోరడం న్యాయమైనది. ఎందుకంటే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించామంటే.. ఇది సరికాదు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కమిటీ రిపోర్టులో పేర్కొంది. 24 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి.

అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయి.

గత 10 సంవత్సరాల కాలం నుంచి దాదాపు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారు. వీటిలోని టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీసీ నేతలు అనంతయ్య, రామకృష్ణ, నందా గోపాల్, జి. కృష్ణ యాదవ్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న దానం నాగేందర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న వేళ తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా తాజాగా అదే బాటలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఉన్నారు. దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేడు దానం భేటీ అయ్యారు. ఈ భేటీలో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపా దాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. దానం నాగేందర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కాగా దానం నాగేందర్ రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీతో ప్రారంభమైంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా కూడా పని చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. తాజాగా మళ్లీ హస్తం గూటికి చేరుతున్నారు.

# కేసీఆర్‌కు అవగాహన లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చింది అని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు లో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరీ సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్‌కు నిజాం షుగర్ ఫ్యాక్టరీపై

# చిత్తశుద్ధి లేదు : ధర్మపురి అరవింద్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నిజాం షుగర్ ఫ్యాక్టరీపై కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలకే పరిమితమైందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి కమిటీల్లో ఉండటం తప్ప ఫ్యాక్టరీ కోసం చేసిందేమీ లేదని మండిపడ్డారు. మోదీ ప్రధాని అయ్యాక.. 66ఫ్యాక్టరీలను తెరిపించారని చెప్పారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తుశుద్ధి లేదని అన్నారు. జగిత్యాల మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల్ కోసం హిందువులను కాంగ్రెస్ విస్మరించిందని ధ్వజమెత్తారు. సీఏఏపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ నెల18వ తేదీన జగిత్యాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారీ బహిరంగ సభను ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పిలుపునిచ్చారు.

# బీజేపీది గోబెల్స్ ప్రచారం



తెలంగాణ బ్యూరోప్రతిరిధిః రాష్ట్ర ప్రజలు తెలంగాణ మోడల్ పాలన కావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ మోడల్ అంటే ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, కులసంఘాలకు కార్పొరేషన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, బీజేపీ నాయకులు చెప్పినట్లుగా గుజరాత్ మోడల్ పాలన కోరుకోట్లేదు. తెలంగాణ లో ప్రజలు 200 ఉచిత యూనిట్ల కరెంట్,10లక్షల భీమా, ఇందిరమ్మ ఇండ్లు ,బుసులలో ఉచిత ప్రయాణం కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు, బీజేపీ గోబెల్స్ ప్రచారం చేస్తోంది, ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు గా, తెలంగాణ ప్రజలను మెప్పించడం చేతకాక బీజేపీ నాయకులు మీడియాలో మాట్లాడుతున్నారు, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తామని పగటి కలలు కంటుంది,2019 లో గెలిచిన 4 సీట్లు కూడా ఈసారి గెలవదు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు,.. అన్ని సీట్లు కాంగ్రెస్ గెలుస్తుంది, దేశంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

### మాది ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీఎస్సీ కంటే ముందే నిర్వహించు కునే విధంగా జీవో ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.దింతో 3లక్షల మంది నిరుద్యోగు లకు మేలు జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల పక్షనే ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజు వైందని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేను పార్టీ మారడం లేదు : గుత్తా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో గుత్తా మాట్లాడుతూ.. తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని మీటింగుల్లో మాత్రమే కలిసినట్లు తెలిపారు. అమిత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లే విషయం తనకు తెలియదన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాడు అనేది ప్రచారం మాత్రమే అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయిలో నిర్మాణ లోపం ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీకి అమిత్ దూరమని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# భీమాకు అద్భుతమైన అప్లాజ్ వస్తోంది

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. ఎ హర్ష దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. మహా శివరాత్రి సందర్భంగా మార్చి8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా థాంక్స్ మీట్ నిర్వహించింది. దర్శకులు మారుతి, సంపత్ నంది ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమాకి చాలా మంచి ప్రసంశలు వచ్చాయి. సినిమా చాలా బావుంది, రెండు క్యారెక్టర్స్‌లో చక్కని వేరియేషన్స్ చూపించారని మంచి అప్లాజ్ వచ్చింది. ఇంకా చూడని వారంతా థియేటర్స్ కి వెళ్లి చూడండి. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంటుంది. గ్రాఫిక్స్, యాక్షన్, కామెడీ అద్భుతంగా వుంటాయి. మా విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వచ్చిన మారుతి, సంపత్ నంది గారికి ప్రత్యేక ధన్య వాదాలు. ఇంత మంచి కథ తీసు కొచ్చి, ఆడియన్స్‌కి ఏం కావాలో అలాంటి మంచి కమర్షియల్ ప్యాక్డ్ సినిమా ఇచ్చిన హర్షకి థాంక్స్. ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించి ఇంత మంచి సినిమా ఇచ్చిన రాధామోహన్‌గారికి, శ్రీధర్‌గారికి ధన్యవాదాలు.



# ఆనంద్ దేవరకొండకు విషెస్ చెబుతున్న గం..గం..గణేశా టీమ్

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది గం..గం..గణేశా చిత్రబృందం. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. గం..గం..గణేశా మూవీ కొత్త పోస్టర్ లో రకరకాల ఆయుధాలు పట్టుకుని మీదకు వస్తున్న విలన్స్ ను నవ్వుతూ చూస్తున్న ఆనంద్ దేవరకొండ స్టిల్ ఉంది. ఈ విలన్స్‌తో పాటే రోజ్ ఫ్లవర్ ఇస్తున్న హీరోయిన్‌ను కూడా చూపించడం ఇంట్రెస్టింగ్ గా ఉంది. ప్రస్తుతం గం..గం..గణేశా సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రానుంది.



# డ్యూయెట్‌లో ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ నటిస్తున్న యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ డ్యూయెట్. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ డ్యూయెట్‌తో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇవాళ ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాలో ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్ ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్ లో కనిపిస్తున్నారు. త్వరలోనే డ్యూయెట్ సినిమా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా డ్యూయెట్ సినిమాను రూపొందిస్తున్నారు.



# ఓ మార్చి 22న ప్రేక్షకుల నవ్వులకు థియేటర్స్ బద్దలైపోతాయి



హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్టైనర్ 'ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులని ఆలరించబోతున్నారు. వి సెల్యులా యిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. టీజర్, ఫస్ట్ సింగిల్తో పాజిటివ్ ఇంప్రెషన్ని క్రియేట్ చేసింది తర్వాత, మేకర్స్ ఈ రోజు సినిమా థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు .


ముగ్గురూ గ్రామంలోకి వచ్చాక, బ్యాంగ్ బ్రోస్ ఎ టు జెడ్ సొల్యూషన్స్ను ఎస్టాబ్లిష్ చేయడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఈ ముగ్గురు వివిధ సమస్యలకు పరిష్కారంగా ట్యాబ్లెట్లతో పౌడర్ తయారు చేసి గ్రామస్తులకు అమ్ముతుంటారు. వారి వ్యాపారం పుంజుకున్నప్పుడు, అఘోరాల సమూహం గ్రామాల్లోకి ప్రవేశించి, రహస్యమైన సంపంగి మహల్లో నిధిని కనుగొనమని సవాలు విసురుతుంది. మిగిలిన కథ హాంటెడ్ హౌస్లో నిధిని కనుగొనడానికి బ్యాంగ్ బ్రోస్ యొక్క పోరాటాలని గురించి. ఎంటర్ టైన్మెంట్, యువతను ఆకట్టుకునే అంశాలు కాకుండా, ట్రైలర్ సూచించినట్లుగా సినిమాలో ట్రెజర్ హంట్, హారర్, థ్రిల్లర్ మొదలైన ఇతర అంశాలు ఉన్నాయి.

శ్రీవిష్ణు తన అద్భుతమైన కామెడీ టైమింగ్తో ఆకట్టుకున్నారు. సామజవరగమనతో ఇంత పెద్ద హిట్ కొట్టినప్పటికీ, నవ్వులు పంచడానికి ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణలకు సమానమైన స్థానాన్ని కల్పించిన శ్రీవిష్ణును తప్పకుండా అభినందించాలి. వారి స్పాంటేనియస్ డైలాగ్స్ సినిమాకి ప్రత్యేక ఆకర్షణనిచ్చాయి. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా కనిపించగా, బ్యాంగ్ బ్రోస్ పాటలో ప్రియా వడ్లమాని అలరించింది శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చరవి ఇతర ముఖ్య తారాగణం.

కామెడీ సన్నివేశాలను డీల్ చేయడంలో శ్రీ హర్ష కొనుగంటి మరోసారి తన ప్రతిభ చూపించారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించేలా అన్ని హంగులను సరిగ్గా ప్రజెంట్ చేశాడు. రాజ్ తోట తన కెమెరా పనితనంతో విజువల్స్కు వైబ్రేషన్ని తీసుకొచ్చాడు, సన్నీ తన స్కోర్తో హిలేరియస్ మూడ్ను సెట్ చేశాడు. సెల్యులాయిడ్ ప్రొడక్షన్ డిజైన్ లావిష్ గా వుంది. ఓం భీమ్ బుష్ అత్యంత వినోదాత్మకంగా ఉంటుందని ట్రైలర్ ప్రామిస్ చేసింది. ట్రైలర్ తో అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ చిత్రం మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

# కృతికి కష్టాలు మొదలయ్యాయా?

ఉప్పెన సినిమాతో తెరంగేట్రం చేసిన కృతి శెట్టి ఆ సినిమా సెన్సేషనల్ హిట్ అవ్వడంతో అమ్మడికి సూపర్ క్రేజ్ ఏర్పడింది. సినిమాలో ఆమె చేసిన బేబమ్మ పేరుతోనే యూత్ అంతా ఆమె మాయలో పడిపోయారు. ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకుంది. అయితే ఆ తర్వాత మొదలయ్యాయి కృతి శెట్టి కష్టాలు. అమ్మడు చేసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. వరుస ఫ్లావుల వల్ల కృతికి ఆఫర్లు కూడా తగ్గాయి. తెలుగులో ఎలా అయితే మొదటి సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుందో వరుస ఫ్లాపుల వల్ల అలానే కెరీర్ గ్రాఫ్ పడిపోయేలా చేసుకుంది కృతిశెట్టి. కథల విషయంలో సరైన ఎంపిక లేకపోవడం వల్లే బేబమ్మ పరిస్థితి ఇలా అయ్యిందని చెప్పొచ్చు. ప్రస్తుతం శర్వా నంద్‌తో మనమే సినిమాలో నటిస్తుంది కృతి శెట్టి. ఈ సినిమాలో కృతి శెట్టి మదర్ రోల్‌లో కనిపిస్తుంది. రీసెంట్‌గా రిలీజైన మనమే టీజర్‌లో కృతి శెట్టి చిన్న బాబుకి ఫీడింగ్ ఇస్తూ కనిపించింది. సో బేబమ్మ కాస్త అమ్మ అయ్యిందన్న మాట. సినిమా కథలను బట్టి మదర్ రోల్స్ చేయడం తప్పేమి కాదు కానీ అప్పుడే మదర్ రోల్స్ ఏంటి బేబమ్మా అని ఆమె ఫ్యాన్స్ నిరుత్సాహపడుతున్నారు. శర్వానంద్ సినిమాలో తన పాత్ర ఎలా ఉంటుందో కానీ టీజర్ లో బాబుతో కనిపించడం మాత్రం ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది.



# అర్జునుడి గీతోపదేశం ప్రారంభం

ట్యాలెంటెడ్ యాక్ట్రెస్ వరలక్ష్మి శరత్ కుమార్ మెయిన్ లీడ్ గా, అఖిల్ రాజ్, దివిజ ప్రభాకర్ ఇతర ప్రధాన పాత్రలలో సతీష్ గోగాడ దర్శకత్వంలో ఫస్ట్ కట్ ఫిల్మ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం1 గా రూపొందనున్న చిత్రం 'అర్జునుడి గీతోపదేశం'. త్రిలోక్ నాథ్.కె, ప్రదీప్ రెడ్డి.వి నిర్మిస్తున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి కనుమెలి అమ్మిరాజు క్లాప్ కొట్టగా మల్లాల సీతారామరాజు కెమెరా స్విచాన్ చేశారు. త్రిలోక్ నాథ్, పూజిత స్క్రిప్ట్ అందించగా లక్కంశెట్టి వేణు గోపాల్ తొలిషాట్ కు గౌరవ దర్శకత్వం వహించారు. రాజీవ్, ఆదిత్య శశికుమార్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందిస్తుండగా, చైతన్య కందుల డీవోపీగా, అర్జున్ ఎడిటర్ గా పని చేస్తున్నారు. మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు సతీష్ గోగాడ మాట్లాడుతూ.. దర్శకునిగా ఇది నా తొలి చిత్రం. ఈ కథ చెప్పినపుడు నటీనటులంతా చాలా పాజిటివ్‌గా స్పందించారు. మార్చి 20 నుంచి మొదటి షెడ్యూల్ అమలాపురంలో మొదలుపెడుతున్నాం. తర్వాత వైజాగ్, హైదరాబాద్, చెన్నైలో తర్వాత షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నాం. నిర్మాత మాట్లాడుతూ.. ఫస్ట్ కట్ ఫిల్మ్ ఫ్యాక్టరీ లో ఇది మొదటి సినిమా. సతీష్ చెప్పిన కథ చాలా అద్భుతంగా అనిపించింది. ప్రేక్షకులందరినీ అలరించేలా ఈ సినిమా వుంటుంది" అన్నారు.



# మిలాన్ ఫ్యాషన్ వీక్‌లో రశ్మిక మందన్న



స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న జపాన్ ఫ్యాషన్ బ్రాండ్ ఒనిట్సుక టైగర్ మిలాన్ ఫ్యాషన్ వీక్ లో టాప్ 10 బ్రాండ్స్ లో ఒకటిగా నిలిచింది. ఎర్న మీడియా వ్యాల్యూ ఈ లిస్టును తయారు చేసింది. ఫ్యాషన్ బ్రాండ్ విలువను డాలర్స్ తో చూసినప్పుడు రశ్మిక బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న ఒనిట్సుక టైగర్ బ్రాండ్ టాప్ 10లో 9వ స్థానంలో నిలిచింది. ఎర్న మీడియా వ్యాల్యూ ప్రకారం ఒనిట్సుక టైగర్ ఫ్యాషన్ బ్రాండ్ 75 లక్షల డాలర్ల వర్త్ కలిగి ఉంది. గత నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఇటలీలోని మిలాన్ లో జరిగిన ఫ్యాషన్ వీక్ లో రశ్మిక మందన్న ర్యాంప్ పై నడిచింది. ఈ ఫ్యాషన్ షోలో పాల్గొని ఒనిట్సుక టైగర్ బ్రాండ్ ను రశ్మిక ప్రమోట్ చేసింది. పుష్ప , యానిమల్ మూవీస్ తో గ్లోబల్ క్రేజ్ తెచ్చుకుంది రశ్మిక మందన్న. ఈ క్రమంలోనే ఆమెకు ఇంటర్నేషనల్ బ్రాండ్స్ కు ప్రచారకర్తగా పనిచేసే ఆఫర్స్ దక్కుతున్నాయి. తనకున్న వరల్డ్ వైడ్ క్రేజ్ తో ఆ బ్రాండ్స్ కు మరింత ప్రచారం కల్పిస్తోంది రశ్మిక మందన్న.

# అనన్య అద్భుత విజయం సాధించాలని అభిలాష

జయరామన్, చందన, తోషి అలహరి, ప్రజ్ఞ గౌతమ్, అరవింద్, సుమన్ ముఖ్య తారాగణంగా ప్రసాద్ రాజు బొమ్మిడి దర్శకత్వంలో... శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమా నాగ శివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం అనన్య. హర్రర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథా చిత్రంగా రూపొందిన ఈ చిత్రం సెన్సార్ తో సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 22న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అనన్య ప్రి రిలీజ్ వేడుకను హైద్రాబాద్ ఫిల్మ్ ఛాంబర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్, యువ కథానాయకుడు సందీప్ మాధవ్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, ప్రముఖ దర్శకనిర్మాత సాయి వెంకట్, విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, శ్రీనివాస్ బోగిరెడ్డి, యువ దర్శకుడు అఫ్జల్ తోపాటు యూనిట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనన్య అద్భుత విజయం సాధించాలని ఈ సందర్భంగా అతిథులు అభిలషించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044